
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శనివారం 04, మే 2024





## ఐక్యత తో కాంగ్రెస్ ను గెలిపిద్దాం

- మోడీ నిరంకుశ పాలకు చరమగీతం పాడుదాం
- ఇండియా కూటమిని గెలిపిద్దాం



## పల్లె పల్లెకు పాకిన...
# ఐపీఎల్ బెట్టింగ్

లక్షల్లో నడుస్తున్న దందా




భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)- అసలే వేసవి కాలం పరీక్షలు పూర్తిచేసుకుని ఇంట్లో సేద తీరుతున్న కాలేజ్ కుర్రాళ్లకు ఐపీఎల్ క్రేజ్ అంటే అంత ఇంత కాదు అనేకమంది యువత ఉద్యోగులు లేక ఇంట్లో కూర్చుంటున్న తరుణంలో ఇలాంటి వారికి టార్గెట్ చేస్తున్న ఐపీఎల్ బెట్టింగ్ మాయగాళ్లు. తక్కువ సమయంలో తక్కువ పెట్టుబడితో లక్షల్లో డబ్బులు సంపాదించుకోవచ్చని చాలామంది ఐపిఎల్ క్రికెట్ లక్షల రూపాయలు ధారపోస్తున్నారు. ఐపీఎల్ వచ్చిందంటే చాలు కొంతమంది యువత బెట్టింగ్లో మునిగిపోతున్నారు ఎంతలా అంటే స్థిరాస్తులను సైతం తాకట్టు పెట్టే అంతలా నీలం అవుతున్నారు.

2 లో..

### నేడు జరగనున్న
## సిఎం సభస్థలిని పరిశీలించిన తుమ్మల

- తుమ్మల వెనక జిల్లాలోని ఎమ్మెల్యేలు సైతం
- ఖమ్మం, కొత్తగూడెం సభలను జయప్రదం చేయాలి



2 లో..



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్న్యూస్) - ఈ నెల 13వ తేదిన జరిగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 4వ తేదీన కొత్తగూడెం, ఖమ్మం జిల్లా కేంద్రాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలను జయప్రదం చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శుక్రవారం తుమ్మల స్థానిక ప్రకాశం స్టేడియం గ్రౌండ్లో నిర్వహించే బహిరంగసభ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.

## సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పి రోహిత్రాజు

2 లో..



## వాగులో నుండి
# అక్రమ ఇసుక తోలకాలు

- కమిషన్లు దండుకుంటున్న బ్రోకర్లు
- నిద్రమత్తులో అధికారులు



2 లో..

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - మండలంలో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. పగలు రాత్రి తేడా లేకుండా ట్రాక్టర్లతో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. పొద్దు అదుపూ లేకుండా జరుగుతున్న ఈ వ్యవహారంలో కొందరు అధికారుల పాత్ర కూడా ఉందనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే మండలంలో గృహ నిర్మాణం జరిగే వాటికి ఇసుక తరలింపు చేస్తున్నారు. సంబంధిత అధికారుల నుండి అనుమతి పొంది ఇసుకను రవాణా చేసుకోవలసి ఉండగా అవేమీ లేకుండా అక్రమ మార్గంలో స్థానిక ట్రాక్టర్ల యజమానులతో డీల్ కుదుర్చుకొని అక్రమంగా ఇసుక రవాణాకు గుత్తేదారులు తెరలేపుతున్నారు.రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక ట్రాక్టర్లు రయ్యి రయ్యిమంటూ తిరుగుతున్నాయి.

# పల్లె పల్లెకు పాకిన ఐపీఎల్ బెట్టింగ్

పలు రాష్ట్రాల్లో మొదలైన ఈ ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్లు ఇప్పుడు పల్లె పల్లెకు పాకి పచ్చని పల్లెల్లో సైతం చిచ్చు పెడుతుంది. బెట్టింగ్లు నిషేధం ఉన్నప్పటికీ నిందితులు వివిధ మార్గాల్లో దందాను నడిపిస్తున్నారు. సామాజిక మధ్యమాల ద్వారా ఆకర్షణ చూసి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు. గుట్టు చప్పుడు కాకుండా సాగుతున్న ఈ దందా ఎన్నో కుటుంబాలను రోడ్డున పడేస్తుంది. డబ్బులు వస్తుందని ఆశతో అప్పు తెచ్చి మరి బెట్టింగ్లకు కాచి నష్టపోతున్నారు. వేళలో బెట్టింగులు కాస్తారు ఒక్కసారి వస్తుంది రెండోసారి కూడా వస్తుంది ఇందులో ఆశ మొదలవుతుంది పెద్ద మొత్తంలో బెట్టింగ్ కాస్తారు ఒక్కసారిగా వచ్చిన సొమ్ము అదనపు వడ్డీతో సహా మొత్తం పోతుంది.

**-పల్లె పల్లెకు పాకిన ఐపీఎల్ బెట్టింగ్**

వివిధ నగరాల్లో నడుస్తున్న ఈ ఐపీఎల్ బెట్టింగ్ ఇప్పుడు పల్లె పల్లెకు పాకడంతో పల్లెల్లో ఎటు చూసిన ఐపీఎల్ బెట్టింగ్ నడుస్తుందని విశ్వసనీయ సమాచారం. జిల్లాలోని కేంద్రంతో పాటు పలు మండలాల్లో ఈ ఐపిఎల్ బెట్టింగ్ జోరుగా సాగుతోంది. అయినప్పటికీ ఇలాంటి వాటిపై నిఘా వ్యవస్థ విఫలంఅయిందని చెప్పగానే చెప్పుకోవచ్చు. ఓవైపు పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని విధాలుగా డ్యూటీ నిర్వహిస్తూ, మరోవైపు ఈ ఐపిఎల్ ఫీవర్ తలనొప్పిగా మారింది. పల్లె వాసులు ప్రత్యేకించి యువత ఐపీఎల్ బెట్టింగ్ కి ఎంతగానో ఆకర్షతులై ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ కాస్తున్నారు. జిల్లాలో జోరుగా బహిరంగంగా ఐపిఎల్ బెట్టింగులు నడుస్తున్నప్పటికీ సంబంధించిన అధికారులు నిమ్మకు నేరెత్తినట్లు వివరిస్తుండడంతో ఐపీఎల్ బెట్టింగ్ మూడు పూలు ఆరు కాయలుగా విరజల్లుతుంది. మారుమూల ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలా పాలు, నకిలీ దంతాలపై పోలీసులు ప్రత్యేక దృష్టిని ఏర్పాటు చేసి ఐపీఎల్ బెట్టింగులు, తదితర అంశాలపై నిఘాను తీవ్రతరం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# వాగులో నుండి అక్రమ ఇసుక తోలకాలు






అడ్డగోలుగా ఇసుక అక్రమ రవాణా వల్ల భూగర్భ జలాలు అడుగంట్టుతున్నాయని చుట్టుపక్కల రైతులు వాపోతున్నారు. సంబంధిత రెవెన్యూ, మైనింగ్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఫలితం మాత్రం శూన్యంగా మారిపోయిందని వాగులో పరిసరాల ప్రాంతాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన రెవెన్యూ, మైనింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడంతో అక్రమార్కులు అదే అదునుగా ఇసుక రవాణా జోరుగా కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇసుక మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు.గ్రామాలలో సంబంధిత అధికారుల నిఘా ఉన్నప్పటికీ అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్టు విశ్వాసనీయ సమాచారం. సంబంధిత అధికారుల కొంతమంది సహాయ సహకారాలతో అక్రమ వ్యాపారాలు నిరంతరంగా కొనసాగుతూనే ఉన్నాయి. దాంతో చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగానికి మండలంలో నిలుపుదలలేని అక్రమ వ్యాపారం ఒక సవాల్ గా మారింది. చాటుమాటున జరిగే వ్యాపారాలపై అధికార యంత్రం ఎంత నిఘా పెంచినప్పటికీ అక్రమాలను నియంత్రించే ఆయా శాఖలలోని అధికారులతో రహస్య ఒప్పందం కుదర్చుకొని అక్రమ వ్యాపారాలు సాగిస్తుండడంతో మండల ప్రజలు అలాంటి అధికారులపై ఉన్నత అధికారులకు సంబంధిత అధికారులు నివేదిక అందజేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ప్రకృతికి విరుద్ధమైన పనులను నియంత్రించకపోతే సహజ వనరులకు తీవ్ర ఆటంకం కలిగే అవకాశం ఉందని మండల ప్రజలు, విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా నియంత్రణ శాఖ అధికారులు అక్రమ వ్యాపారాలను నియంత్రించాలని మండల ప్రజలు సూచిస్తున్నారు.

**-ఒక్క ట్రాక్టర్ లోడుకు రూ.3 వేల నుంచి రూ.5వేలు**

ఒక్క ట్రాక్టర్ లోడుకు దొడ్డు ఇసుకకు రూ.3 వేల నుంచి రూ.5వేల వరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. సన్న ఇసుక కావాలంటే అదే వాగులో కూలీలతో పట్టపగలే జాలిపట్టి సన్న ఇసుకను ఒక్కో లోడుకు రూ.5 వేల నుంచి రూ.8వేల వరకు విక్రయిస్తున్నారు. ఇంత దర్జాగా అక్రమార్కులు వాగులోనే ఇసుకను జాలి పట్టి మరి సరఫరా చేస్తున్నారంటే ఇదంతా అధికారులకు తెలియకుండానే జరుగుతుందా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇసుక అక్రమ రవాణాకు అధికారులే తెరలేపుతున్నారెమోనని గ్రామాల్లో పలువురు ఆరోపణలు చేస్తున్నారు. వాగులో ఇసుకాసురులకు ఒక వరప్రదాయినిగా మారిందని, పట్టపగలే ఇసుకను ఇష్టారాజ్యంగా తరలిస్తుండడం గమనార్హం.

# నేడు జరగనున్న సిఎం సభస్థలిని పరిశీలించిన తుమ్మల



ముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోను, ఖమ్మం జిల్లా కేంద్రంలోను ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొననుండటంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఖమ్మం పార్లమెంట్ నుండి రామసహాయం రాఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ముఖ్యమంత్రి, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పర్యటిస్తున్న క్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న విషయాన్ని సభకు హాజరు కానున్న ప్రజలకు వివరించనున్నారు. అంతేకాకుండా ఆగష్టు-15వ తేదీ వరకు రూ.2 లక్షల రైతు రుణమాఫిని ఏకకాలంలో మాఫీ చేసే విషయంలో కూడా ప్రజలకు స్పష్టం చేయనున్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ముస్లీంలకు ప్రస్తుతం కొనసాగుతున్న రిజర్వేషన్ల మాఫి చేస్తామని ప్రచారం చేస్తున్న విషయాన్ని కూడా వివరించనున్నారు. కేంద్రంలో మూడింట రెండు వంతులు మెజార్టీ సీట్లను ఎన్‌డిఎ కూటమి కైవసం చేసుకుంటే అనేక ప్రమాదాలు కేంద్ర ప్రభుత్వం నుండి ఎదుర్కొవలసి వస్తుందన్న విషయాలను కూడా స్పష్టంగా తెలియచేయడం జరుగుతుంది. ముఖ్యమంత్రి ఈ నెల 4వ తేదీన ఉదయం 10.45 గంటలకు స్థానిక ప్రగతి మైదానంలో హెలికాప్టర్ ద్వారా చేరుకొని అక్కడి నుండి స్థానిక ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభ స్థలికి చేరుకొని ప్రసంగించిన అనంతరం ఖమ్మంలో జరగనున్న బహిరంగసభలో పాల్గొననున్నారు. ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌ను పరిశీలించిన వారిలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ తుళ్లూరి బ్రహ్మయ్య, నాయకులు బిక్కసాని నాగేశ్వరరావు, ఊకంటి గోపాల్‌రావు, ఏనుగుల అర్జున్‌రావు, ఆళ్ల మురళి, పాల్గొన్నారు.

## సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పి రోహిత్‌రాజు





కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) - ఈ నెల 13 జరిగే పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 4వ తేది శనివారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరుగనున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభా ప్రాంగణం వద్ద భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా హెలిపాడ్, పార్కింగ్ స్థలాలను సందర్శించి పట్టణంలో ట్రాఫిక్ రెగ్యులేషన్ గురించి అధికారులకు కొన్ని సూచనలను చేశారు. సామాన్య ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్, సాయి మనోహర్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ట్రైనీ ఐపిఎస్ విక్రాంత్ సింగ్, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## ఐక్యత తో కాంగ్రెస్ ను గెలిపిద్దాం

**- మోడీ నిరంకుశ పాలకు చరమగీతం పాడుదాం.**

**- ఇండియా కూటమిని గెలిపిద్దాం**

కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) - దేశంలో మోడీ నిరంకుశ పాలను వ్యతిరేకంగా జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న ఎంపీ అభ్యర్థులని భారీ మెజార్టీతో గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు సాంబశివరావు అన్నారు. శుక్రవారం స్థానిక కొత్తగూడెంలోని శేషగిరి భవన్‌లో అఖిలపక్షం ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ .నియోజకవర్గంలోనీ ఎన్ఎండిసి లాంటి మూతపడిన పరిశ్రమలను పునరుద్ధరింప చేయాలని పాల్వంచ కేటీపీఎస్‌లో 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని నిర్మించాలని, నియోజకవర్గంలోని సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తారని చెప్పారు. రేపు ప్రకాశం స్టేడియం నందు జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె.షాబీర్‌పాషా, జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, చలిగంటి శ్రీనివాసరావు, చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, మాచర్ల శ్రీనివాస్, చారి, బోయిన విజయ్, గిద్దాడ నగేష్,కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ, నాగ సీతారాములు, జేవీఎస్ చౌదరి, తూము చౌదరి, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, సిపిఎం నాయకులు అన్నవరపు సత్యనారాయణ, రమేష్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



# పది విద్యార్థులను సన్మానించిన ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి



అశ్వారావుపేట సూర్య, (మేజరన్యూస్)- ఇటీవల విడుదల కాబడిన 10వ తరగతి పరీక్షా ఫలితాలలో ఉత్తమ జిపిఎ సాధించిన విద్యార్థులను ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి శుక్రవారం ఘనంగా సన్మానించారు. పదవ తరగతిలో 10/10 మార్కులు సాధించిన జవహర్ స్కూల్ విద్యార్థిని కె పల్లవి తండ్రి నారాయణ రావు, సూర్య స్కూల్ విద్యార్థిని షిమా కౌర్ తండ్రి కలిల్ భాష, గౌతమి పాఠశాల విద్యార్థిని మానేపల్లి ప్రితిక ప్రిన్సెస్ తండ్రి శ్యామ్ ఈ ముగ్గురు విద్యార్థినిల ను ఎంపిపి శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు. అలాగే పాఠశాల ప్రాధానోపాధ్యయులను కూడా సన్మానించారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ విద్యార్థులు మంచి గా చదివి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని ఆయన విద్యార్థులను కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంక ప్రసాద్, జిల్లా బిఆర్ఎస్ అధికార ప్రతినిధి ప్రకాష్ రావు, జుజ్జూరపు.శ్రీరామమూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్, రాంబాబు, చలపతిరావు, ఉపాధ్యాయులు, విద్యార్థినిల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పట్వారిగూడెంలో కారు ఖాళీ....

## - బీఆర్‌యస్ నుంచి కాంగ్రెస్ లో చేరికలు...





దమ్మపేట,సూర్య(మేజర్‌న్యూస్) - మండలపరిధిలోని పట్వారి గూడెం గ్రామంలో శుక్రవారం బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి సుమారు 30 మంది బీఆర్‌యస్ నాయకులు, కార్యకర్తలు చేరేరు. అశ్వారావుపేటనియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ పర్యవేక్షణ లో స్థానిక కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కారు పార్టీని వీడి హస్తం గూటికి చేరారు. పార్టీలో చేరిన వారిలో బిఆర్‌యస్ పార్టీ సీనియర్ నాయకులు చెలికాని ప్రసాద్, రాయాల నాగేశ్వరరావు, చెలికాని భాస్కరరావులతో పాటు 27 మంది కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్‌లో చేరికలు జరగడం పట్ల పట్వారిగూడెంలో దాదాపుగా కారు కాళి అయినట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, ఎంపీపీ సోయం ప్రసాద్, కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు ఎల్లిన రాఘవరావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రావు గంగాధర్‌రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మద్దిశెట్టి సత్యప్రసాద్, వాసం శ్రీనివాసరావు, రెడ్డి మళ్ల చిట్టి నాయుడు, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు వాసం వేణు, తదితరులు పాల్గొన్నారు..

# ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని ఎండిఓ కి వినతిపత్రం అందజేత



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని అఖిల భారత రైతు- కూలీ సంఘం( ఏఐకేఎంఎస్ ), భారత కార్మిక సంఘాల సమాఖ్య( ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో శుక్రవారం ఇల్లందు మండల అభివృద్ధి అధికారి (ఎండిఓ)కె .దన్ సింగ్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి మాట్లాడుతూ ఎర్రటెండలో పనిచేస్తున్న ఉపాధిహామీ కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి రూ 750లు చెల్లించాలని డిమాండ్ చేశారు.పని ప్రదేశంలో మంచినీళ్లు,మజ్జిగ,ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, నీడ,వైద్య సదుపాయం కల్పించాలని కోరారు. రద్దు పరిచిన అలవెన్సను పునరుద్ధరించాలని, పలుగులు,పారలు, తట్టలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండు పూటలా ఫోటోలు తీసే పద్ధతిని రద్దుచేయాలని,వారం వారం మస్టర్ల స్లిప్పులను ఇచ్చి వేతనాలు చెల్లించాలని,పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని కోరారు.జాబ్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరికి సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబానికి రూ 50 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ పథకంలో పనిచేస్తున్న ఎస్ ఎం ఎం ఎస్,ఫీల్డ్ అసిస్టెంట్,టెక్నికల్ అసిస్టెంట్,ఏపీఓలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పిఎఫ్, ఈఎస్ఐ,పిఆర్సి ని అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు సూర్ణపాక నాగేశ్వరరావు, మోడు మాలు, మండల నాయకులు తేజావత్ లాలు, గూళ్ల సదయ్య, బోయ తండా సర్పంచ్ బి.సంతు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో ఫెర్టిలైజర్ వ్యాపారి మృతి



కాటేపల్లి శ్రీనివాసరావు (మా అన్నగారు ) అకాల మరణము తెలియచేయడానికి చింతిస్తున్నాం

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-గత వారం రోజులుగా భగభగ మండుతున్న ఎండల కారణంగా స్థానిక ఫెర్టిలైజర్ వ్యాపారి కాటేపల్లి శ్రీనివాస్ (45) శుక్రవారం ఉదయం మృతి చెందారు. స్థానిక మెయిన్ రోడ్డు శివాలయం ఎదురుగా ఫెర్టిలైజర్ షాప్ నిర్వహిస్తున్న శ్రీనివాస్ గత రెండు రోజులుగా ఇల్లందు చుట్టుపక్కల గ్రామాల వెంట కలెక్షన్ వసూళ్లకు వెళుతుండటంతో ఎండ దెబ్బతగిలి అస్వస్థకు గురైనట్లు బంధువులు తెలిపారు. ఈ వార్త దావణంలో వ్యాపించడంతో ఇల్లందు మండల చుట్టుపక్క గ్రామాల ప్రజలు తండలుగా వచ్చి శ్రీనివాసరావు పార్థివ దేహాన్ని చూసి వెళ్లారు. అంతేకాకుండా ఇల్లందు పట్టణంలో సుపరిచితుడు కావడంతో ఆయన మృతికి సంతాప సూచకంగా ఫెర్టిలైజర్ వ్యాపారస్తులు దుకాణాలను మూసివేశారు. శ్రీనివాసరావు అకాల మృతి పట్ల ఇలాంటి మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, ఫెర్టిలైజర్ షాప్స్ ఇల్లందు పట్టణ అధ్యక్షులు నాగేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం ఇల్లందు మండల ప్రధాన కార్యదర్శి అరవ పెల్లి రాధాకృష్ణ, ఫెర్టిలైజర్ సంఘ నాయకులు నాళ్ల సోమ సుందర్, దోకుపర్తి ఆంజనేయులు, వ్యామసాని జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామిశెట్టి జగన్నాథం లు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

# మిషన్ భగీరథ పైపు లీక్ తొ బీభత్సం సృష్టించిన వరద

## -వరద దాటికి ఇండ్ల ధ్వంసం.

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) - ఇల్లందు పట్టణంలోని కోర్టు ఏరియాలో శుక్రవారం మిషన్ భగీరథ పైపు లీకేజ్ తో ఉవ్వెత్తున చిమ్ముతున్న వరదాటికి ఇల్లు ధ్వంసం అయ్యాయి రేకులు పగిలిపోయాయి. ఇండ్ల మధ్యలోని రహదారిలో ప్రవహిస్తున్న మిషన్ భగీరథ లీకేజీ పైపు నీరు కుంభవృష్టి వర్షాన్ని తలపిస్తున్నాయి. ఎగసిపడుతున్న వరద దాటికి రాళ్లు ఇంటి రేకులపై పడి పగిలాయి. మిషన్ భగీరథ సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని యుద్ధ ప్రాతిపదిక మీద లీకేజీ నివారణ చర్యలు చేపట్టాలని కోర్టు ఏరియా ప్రజలు కోరుతున్నారు.



# ఎండ తీవ్రత నేపథ్యంలో జాగ్రత్తలు అవసరం

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - జిల్లాలో తీవ్రమైన ఉష్ణోగ్రతలు, వడగాడ్పుల సమయంలో ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు. ఈ మేరకు కలెక్టర్ జిల్లా ప్రజలకు ప్రత్యేకంగా సూచనలు చేశారు. దాహం వేయకపోయినా వీలైనప్పుడల్లా తగినంత నీరు తాగాలని పేర్కొన్నారు. దాహం వేసేంతవరకు వేచిచూడడం మంచి సూచిక కాదని తెలిపారు. పార్క్ చేసిన వాహనాల్లో పిల్లలను లేదా పెంపుడు జంతువులను వదిలి వెళ్లవద్దనీ, వాహనం లోపల ఉష్ణోగ్రత ప్రమాదకరంగా మారవచ్చని హెచ్చరించారు. బయటకు వెళ్లేప్పుడు తాగునీటిని వెంట తీసుకెళ్లాలి. ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ఓఆర్ఎస్)ను వినియోగించాలని, నిమ్మరసం, మజ్జిగ, లస్సీ వంటి ఇంట్లో తయారుచేసిన పానీ- యాలు, ఉప్పు కలిపిన పండ్లరసాలను తీసుకోవాలని ఆమె తెలిపారు. అధిక నీటి కంటెంట్ ఉన్న సీజనల్ పండ్లు, కూరగాయలను తినాలని, సన్నని వదులుగా ఉండే కాటన్ వస్త్రాలను ధరించడం మంచిదని, గొడుగు, టోపీ, టవల్ వంటి ఇతర సాంప్రదాయ పద్ధతుల్లో తలను ఎండ వేడి నుంచి రక్షించుకోవాలన్నారు. అత్యవసరమైతే తప్ప ఉదయం 11 గంటల నుండి 4 గంటల వరకు బయటకు రావద్దని కలెక్టర్ తెలిపారు. బయటకు వచ్చిన తగినన్ని జాగ్రత్తలు అవసరమని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తెలిపారు.

# నీట్ 2024 పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-ప్రతి సంవత్సరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మెడికల్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ నీట్ ఈనెల మే 5వ తేదీ దేశవ్యాప్తంగా నిర్వహించబడుతుంది. ఈ సంవత్సరం అత్యధికంగా 24 లక్షల మంది విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు హాజరవుతున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న కాలేజీలలోని 91,927 యం.బి.బి.స్ సీట్లు, 26,949 బి.డి.ఎస్ సీట్లు ఈ ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థులకు కేటాయించబడతాయని ఎన్.టి.ఎ వర్గాలు తెలిపాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి 1174 మంది విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు హాజరవుతున్నారు అని ఎన్.టి.ఎసిటీ కో'ఆర్డినేటర్, నవభారత్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ ఎంవిఎస్ రెడ్డి తెలియజేశారు. పాల్వంచ పట్టణంలోని నవభారత్ పబ్లిక్ స్కూల్లో 696 మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరవుతున్నట్లు స్కూల్ వైస్ ప్రిన్సిపల్, సెంటర్ సూపరిండెంట్ ఎ. శ్రీదేవి వెల్లడించారు. 478 మంది విద్యార్థులు తమ కేంద్రం నుండి హాజరవుతున్నట్టు కొత్తగూడెంలోని సింగరేణి డిగ్రీ, పిజీ కాలేజీ ప్రిన్సిపల్,సెంటర్ సూపరిండెంట్ సి.హెచ్. శారద తెలియజేశారు. సిటీ కో'ఆర్డినేటర్ ఎం.వి.ఎస్ రెడ్డి నీట్ పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులకు కొన్ని ముఖ్యమైన సూచనలు చేస్తున్నారు. ప్రతి విద్యార్థి తన నిర్ధారిత సమయం కంటే ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటలకు వరకు మాత్రమే ప్రవేశం అనుమతిస్తారు. ఎన్.టి.ఎ ప్రతి విద్యార్థికి ఎంట్రీ స్లాట్ ను అడ్మిట్ కార్డు పై ముద్రించింది. పరీక్ష కేంద్రాల గేట్లు 1.30 గంటలకు మూసివేయబడతాయి. ఒక్క నిమిషం ఆలస్యమైనను ప్రవేశం అనుమతించరు. ప్రతి విద్యార్థి తనతో పాటు నీట్ అడ్మిట్ కార్డు, ఒరిజినల్ ఆధార్ కార్డు, ఒక పాస్ పోర్ట్ సైజు ఫోటో తీసుకుని రావలెను. మొబైల్ ఫోన్లు కానీ, ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను కాని, బ్యాగులను కాని లోనికి అనుమతించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకొని పరీక్షా కేంద్రాలకు తగిన సమయంలో చేరాలని సూచిస్తున్నారు. జిల్లా ఎస్.పి రోహిత్ రాజు పరీక్షా కేంద్రాల వద్ద సెక్యూరిటీ నిమిత్తం తగిన సంఖ్యలో పోలీస్ సిబ్బందిని నియమిస్తామని తెలియజేశారు. నీట్ పరీక్షను సక్రమంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎం.వి.ఎస్ రెడ్డి తెలిపారు.

# ఎండ తీవ్రతకు గురికాకుండా తగు జాగ్రత్తలు పాటించాలి

**-మండల వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన.**

అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్) - తెలుగు రాష్ట్రాల్లో చాలా చోట్ల ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటి నమోదవుతున్నాయనిఎండలు రోజురోజుకీ పెరుగుతున్న క్రమంలో ప్రజలు బయటకు వెళ్లేటప్పుడు ఎలాంటి రక్షణ లేకుండా వెళ్లవద్దని ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన సూచించారు. ఎండలో ఎలాంటి రక్షణ లేకుండా తిరిగితే వడదెబ్బ తగులుతుందని,శరీర ఉష్ణోగ్రతలను నియంత్రించే ఒక వ్యవస్థ సహజంగానే మన శరీరంలో ఉంటుందన్నారు. ఈ వ్యవస్థ బలహీన పడినప్పుడు ఉష్ణోగ్రత అదుపుతప్పి వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉంటుందని వీలైనంతవరకు ఎండలో బయటకు వెళ్లకపోవడం చల్లని నీటిని తాగుతూ శరీరం అనేది సమతులంగా ఉంచుకోవడం వంటి సాధారణ జాగ్రత్తలతో వడదెబ్బ నుండి రక్షించుకోవచ్చని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ఆమె పలు సూచనలు చేశారు నీరు, పళ్ళ రసాలు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ వంటి ద్రవ పదార్థాలు ఎక్కువ తీసుకోవాలని, రోజు కనీసం 15



గ్లాసులు నీళ్లు తాగాలని, పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, శుభ్రంగా రెండు పూటల స్నానం చేయాలని. భోజనం మితంగా చేయాలన్నారు.అదేవిధంగా బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు టోపీ వంటి తీసుకొని వెళ్లాలని,ఇంట్లో కిటికీలు తెరిచి ఉంచాలని, ఫ్యాన్ వేసి చల్లగా ఉంచుకోవాలని సూచించారు.

**-చేయకూడని పనులు**

మందు వేసవిలో తీవ్ర ఉష్ణోగ్రత సమయంలో ఎక్కువగా తిరగరాదని, రోడ్లమీద చల్లని రంగు పానీయాలు తాగరాదని,రోడ్లమీద అమ్మే కలిసిత ఆహారం తినరాదని, మాంసాహారం తగ్గించాలని , మద్యం సేవించరాదని, నల్లని దుస్తులు మందంగా ఉన్న దుస్తులు ధరించరాదని తెలిపారు.

**-వడదెబ్బ గురైన వ్యక్తికి చేయవలసిన ప్రథమ చికిత్స**

వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడగల ప్రదేశానికి చేర్చాలని, చల్లని నీటిలో ముంచిన తడిగుడ్డతో శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వచ్చేవరకు తూడవాలని, ఫ్యాను గాలి లేదా చల్లని గాలి తగిలేలా ఉండాలని, ఉప్పు కలిపిన మజ్జిగ లేదా చిటికెడు ఉప్పు కలిగిన గ్లూకోస్ ద్రావణం లేదా ఓఆర్ఎస్ త్రాగించవచ్చునని వడదెబ్బ తగిలి అపస్మారక స్థితిలో ఉన్న రోగికి నీరు త్రాగించకూడదని, వీలైనంత త్వరగా దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని సూచించారు

# ప్రజాస్వామ్య పరిరక్షణే సిపిఎం ప్రధాన లక్ష్యం

**-ఎంపి ఎన్నికలలో కాంగ్రెస్‌కు మద్దతు**

అశ్వారావుపేట సూర్య, (మేజరన్యూస్)-ఏళ్ళతరబడి విదేశీయులపై పోరాటం చేసిన ఎందరో త్యాగధనుల స్వాతంత్ర ఫలాన్ని, ప్రజల చేత రూపొందిన ప్రజాస్వామ్యాన్ని పరి రక్షించుకోవడమే సిపిఎం ప్రధాన లక్ష్యం అని అందుకు అనుగుణంగానే ఎన్నికల్లో రాజకీయ విధానం ఉంటుందని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. శు క్రవారం మండలంలోని వినాయకపురం లో మండల కమిటీ సభ్యుడు గడ్డం సత్యనారాయణ అద్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ సమైక్యత, సమగ్రత, స్వదేశీ ముసుగులో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చి మతం పేరుతో హిందూ, ముస్లింలను విడదీయడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు. ప్రజాధనం తో ప్రభుత్వ రంగ సంస్థలను స్వదేశీ పెట్టుబడిదారులకు, కార్పోరేట్ సంస్థలకు దారాదత్తం చేస్తూ వారి మేలు కోసమే మోడీ పరిపాలన చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ లో గత ప్రభుత్వం ప్రాంతీయతను రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చిందని అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణంలో వైఫల్యం అయిందని తెలిపారు. సిపిఎం విధానాలకు అనుగుణంగా ఇండియా కూటమి నిర్ణయం మేరకు



లౌకిక శక్తులు బలపరిచే క్రమంలో కాంగ్రెస్‌కు ఎన్నికల మద్దతు ఇస్తున్నామని అన్నారు. పార్టీ నిర్ణయం మేరకు ప్రతీ కార్యకర్త కాంగ్రెస్ అభ్యర్థి ని గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. పార్టీ సాంప్రదాయం ప్రకారం ప్రచారంలో పాల్గొని, రాజకీయ మద్దతు ధర్మాన్ని పాటించాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బి చిరంజీవి, మండల కమిటీ సభ్యులు ముల్లగిరి గంగరాజు, సోడెం ప్రసాద్, మడిపల్లి వెంకటేశ్వరరావు, తగరం జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

# ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- అత్యవసరమైతే తప్పితే బయటికి రావద్దు**

**- మండల వైద్యాధికారిని డాక్టర్ కనకం తనూజా**



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-ఎండ తీవ్రతతో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో పెట్టుకొని మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారిని డాక్టర్ కనకం తనూజా సూచించారు. శుక్రవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎండలు తీవ్రత అధికంగా ఉన్నందువలన అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎట్టి పరిస్థితుల్లో కూడా బయటకు తిరగవద్దన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లల్లో ఎండ దెబ్బతో గడప బిల్లలు (కమ్మ కాకలు) వస్తాయని అలాగే వాంతులు, విరేచనాలు, అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఎండలో దృష్టిలో పెట్టుకొని మాంసాహారాలు, మసాలా వంటలకు దూరంగా ఉండాలన్నారు. బయటికి వెళ్లే సమయంలో తప్పనిసరిగా నీటి పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని ఫ్రూట్ జ్యూస్, వాటర్ మిలన్, వంటివి తరచుగా తీసుకోవడం వల్ల ఎండ తీవ్రత నుంచి ఉపశమనం పొందవచ్చు అన్నారు. తలనొప్పి తల తిరగడం తీవ్రమైన జ్వరం కలిగి ఉండటం మత్తు నిద్ర కలవరింతలు ఫిట్స్ పాక్షిక లేదా పూర్తి అపస్మార్గ స్థితి వడదెబ్బకు కారణం అన్నారు. వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే చల్లగా ఉన్న ప్రాంతానికి తీసుకుని వెళ్లాలన్నారు. చల్లని నీటితో ముంచిన తడిగుడ్డతో శరీరమంతా తుడుస్తూ ఫ్యాన్ కింద ఉండేలా చూసుకోవాలన్నారు. అప్పటికి కూడా స్పృహలోకి రాకపోతే వెంటనే స్థానికంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి ప్రథమ చికిత్స అందించాలన్నారు. ప్రజలందరూ ఈ విషయాలను తప్పక పాటించాలని కోరారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**-జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా.**

కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)- పోస్టల్ బ్యాలెట్ హక్కును ఎలక్షన్ డ్యూటీ లో ఉన్న ఉద్యోగులందరూ ఈ నెల 4వ తేదీ నుండి 6 వరకు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలా ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైతే పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసి ఉన్నారో వారు నియోజకవర్గ కేంద్రాలలో ఏర్పాటుచేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో మొత్తం పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య మొత్తం 4696 అని కలెక్టర్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ హక్కు వినియోగం కొరకు జిల్లాలో 5 ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. పినపాక (110) అసెంబ్లీ నియోజకవర్గం కి గాను ఇందిరా క్రాంతి పథకం, మణుగూరు తాసిల్దార్ ఆఫీస్ పక్కన, ఇల్లందు (111) నియోజకవర్గాని కి తాసిల్దార్ ఆఫీస్ ఇల్లందు, కొత్తగూడెం (117) కి నియోజకవర్గం రెవెన్యూ డివిజనల్ ఆఫీసు కొత్తగూడెం, అశ్వరావుపేట (118) నియోజకవర్గం కి అగ్రికల్చర్ కాలేజ్ అశ్వరావుపేట, భద్రాచలం (119) నియోజకవర్గం రెవెన్యూ డివిజనల్ ఆఫీస్ భద్రాచలం ల నందు ఉదయం 9 గంటల నుండి 6 గంటల వరకు ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.



# ప్రజా సేవ చేసే అవకాశం కల్పించండి - ఆర్ఆర్ఆర్

## ఎంపీ నిధులతో మరింత అభివృద్ధి సాధిద్దాం - ఎమ్మెల్యే మట్ట

## రామసహాయం రఘురాం రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిద్దాం.

## బిఆర్ఎస్ పార్టీ పని ముగిసింది - ప్రసాద్ రెడ్డి.

## కాంగ్రెస్ పార్టీకి పనిచేసిన వారే ముఖ్యం - మట్టా దయానంద్



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి అఖండ మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపిస్తే రాహుల్ గాంధీని ప్రధానిగా తద్వారా ఎంపీ నిధులతో పెనుబల్లి మండలాన్ని మరింత అభివృద్ధి చేసుకోగలమని సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ అన్నారు. పెనుబల్లి మండలం వియ్యం బంజర్ రింగ్ సెంటర్లో శుక్రవారం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో తరలివచ్చి రఘురాం రెడ్డి కి ఘన స్వాగతం పలికారు. ఈ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేతలు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, డాక్టర్ మట్ట దయానంద్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని అన్నారు. గత ప్రభుత్వ పెద్ద గత పది ఏళ్లల్లో గుర్తుకురాని పేద ప్రజలు నేడు ఎన్నికల సమయంలో కపట ప్రేమ చూపిస్తున్నాడని విమర్శించింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తుందని అన్నారు. ఎన్నికల అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లుగా ఇందిరమ్మ ఇల్లు, ఆగస్ట్ 15 లోపు రైతు రుణమాఫీ చేసి తీరుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మంత్రి శ్రీనివాస్ రెడ్డి వియ్యంకుడు ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ రఘురాం రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎంపీ నిధులతో నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ ... కారుకి పంచర్ అయిందని టిఆర్ఎస్ పని అయిపోయిందని అన్నారు. ప్రభుత్వ పథకాలు పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని అన్నారు. హస్తం గుర్తుపై ఓటు వేసి పార్లమెంటుకి పంపిస్తే ఖమ్మం ప్రజల సమస్యలను పార్లమెంట్లో వినిపించి ఖమ్మం పార్లమెంటు అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బంగాళాఖాతంలో కలిసిపోయిందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి మనుగడ లేదని కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి రామ సహాయం రఘురాం రెడ్డి ని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ నేత మట్ట దయానంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలే ముఖ్యమని ఇతర పార్టీలోని నాయకులను ఎట్టి పరిస్థితుల్లో పార్టీలోకి అనుమతించేది లేదని ఒక్కానించ్చారు. కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తు పై ఓటు వేసి రామ సహాయం రఘురాంరెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని పెనుబల్లి మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, సోమరాజు సీతారామారావు, నున్నా రామకృష్ణ, చీకటి రామారావు, సిపిఎం నేత చలమాల విఠల్రావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, భుక్యా కృష్ణవేణి, మద్దినేని స్వర్ణకుమారి, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, మేకతోట్టి కాంతయ్య, పంది వెంకటేశ్వరావు, మాలోతు రాధకృష్ణ, బొర్రా కోటేశ్వరావు, మిట్టపల్లి కిరణ్ కుమార్, గోగినేని రమేష్, వంగా నిరంజన్,ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# అదనపు ఈవీఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి

**-జిల్లా ఎన్నికల అధికారి వి.పి గౌతమ్**

**ఖమ్మం, (సూర్య బ్యూరో):** లోకసభ ఎన్నికల పోలింగ్ కోసం అవసరమైన అదనపు ఈవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు ఖమ్మం పార్లమెంటు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం ఖమ్మం పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నూతన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏఆర్ఓ లు, పోటీ అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో అదనపు ఇవిఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి



మాట్లాడుతూ, ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో 35 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున 3 బ్యాలెట్ యూనిట్లు అవసరం అవుతున్నాయని, భారత ఎన్నికల కమీషన్ 2200 బ్యాలెట్ యూనిట్లను జిల్లాకు అదనంగా కేటాయించిందని, జిల్లాలో ఉన్న వైరా సెగ్మెంట్ బ్యాలెట్ యూనిట్లు, మిగులు బ్యాలెట్ యూనిట్లు కలిపి మొత్తం 3941 బ్యాలెట్ యూనిట్ల మొదటి దశ ర్యాండమైజేషన్ పూర్తి చేశామని తెలిపారు. మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియలో అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా రెండు అదనపు బ్యాలెట్ యూనిట్లతో పాటు 25 శాతం బఫర్ బ్యాలెట్ యూనిట్లను కేటాయించడం జరుగు తుందని, మొదటి దశ పూర్తి చేసిన తర్వాత సదరు వివరాలను ఈ.ఎం.ఎస్. పోర్టల్ లో నమోదు చేసి, శనివారం సాధారణ పరిశీలకులు సమక్షంలో రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపడతామని అన్నారు. అదనపు ఈవీఎం యంత్రాల మొదటి దశ ర్యాండమైజేషన్ లో ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 355 పోలింగ్ కేంద్రాలకు 888 బ్యాలెట్ యూనిట్లు, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 290 పోలింగ్ కేంద్రాలకు 725 బ్యాలెట్ యూనిట్లు, మధిర అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 268 పోలింగ్ కేంద్రాలకు 670 బ్యాలెట్ యూనిట్లు, వైరా అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని 252 పోలింగ్ కేంద్రాలకు 630 బ్యాలెట్ యూనిట్లను, సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని 294 పోలింగ్ కేంద్రాలకు 735 బ్యాలెట్ యూనిట్లను, మొత్తంగా 3648 బ్యాలెట్ యూనిట్లను కేటాయించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ నెల 5, 6 తేదీల్లో ఇవిఎం ల కమీషనింగ్ చేపట్టనున్నట్లు, కమీషనింగ్ ప్రక్రియకు ఏజెంట్లను పంపాలన్నారు. శుక్రవారం నుండి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ చేపట్టినట్లు, ఇట్టి విషయమై ఏజెంట్లను పంపాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ఓ లు బి. సత్యప్రసాద్, ఆదర్శ్ సురభి, ఎం. రాజేశ్వరి, జి. గణేష్, ఎల్. రాజేందర్, పోటీ అభ్యర్థులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల తహశీల్దార్ రాంబాబు, ఈడిఎం దుర్గాప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం



**వైరా.సూర్యమేజర్ న్యూస్:**
మహదేవపురం గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు శ్రీమతి పుతుంబాక రామసీతమ్మ గారి మూడవ వర్ధంతి సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో మహోన్నతమైన అన్నదానం నిర్వహించారు వారి కుటుంబ సభ్యులు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దలు శ్రీ పుతుంబాక కృష్ణ ప్రసాద్ బాబ్లా మరియు రామ సీతమ్మ కోడలు కోకిలమ్మ పాల్గొని అభాగ్యులకు అన్నదానం నిర్వహించారు. ఎంతోమంది వృద్ధులు మతిస్థిమితం కోల్పోయిన వారు ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో ఆశ్రయం పొందుతుండగా వారి కొరకు మహోన్నతమైన అన్నదానం నిర్వహించిన రామ సీతమ్మ కుటుంబ సభ్యులకు ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్ రత్న భూషిత కృతజ్ఞతలు తెలియజేశారు.

# హస్తం గుర్తుకు ఓటేద్దాం..అభివృద్ధిని స్వాగతిద్దాం

## రామసహాయం గెలుపు కోరుతూ గ్రాండ్ ఇంటింటి ప్రచారం



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**
త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో హస్తం గుర్తుపై ఓటేసి అభివృద్ధిని స్వాగతిద్దామని,ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్ది రామసహాయంరఘురాం రెడ్డి ని అత్యదిక మెజార్టితో గెలింపించాలని ఇంటింటికి తిరిగి ఓటు అభ్యర్దించారు 18వ వార్డు కౌన్సిలర్,గ్రాండ్ ఫర్నీచర్ అధినేత మౌలాలి.శుక్రవారం పట్టణంలోని చౌదరి మెస్ రోడ్డులో కాంగ్రెస్ నాయకులు రాముతో కలిసి 6 గ్యారంటీలను ఓటర్లకి వివరిస్తూ ఓటు అభ్యర్దించారు.పట్టణంలో కాంగ్రెస్ అభ్యర్దికి అత్యదిక మెజార్టీ అందించి శాసన సభ్యురాలు మట్టా రాగమయిదయానంద్ విజయ్ కుమార్ దంపతులకు కానుకగా అందిస్తామన్నారు.వారి వెంట నన్నే సాహెబ్,ఫయాజ్,శ్రీదర్,మగ్బుల్ తదితర కాంగ్రెస్ నాయకులున్నారు.

# ఐ ఎన్ టి యూ సి 77వ ఆవిర్భావ దినోత్సవం



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**
ఐ.ఎన్.టి.యూ.సీ 77వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు స్థానిక జే.వి.ఆర్ ఓసిలో ఘనంగా నిర్వహించారు. జేవిఆర్ ఓపెన్ కాస్ట్ జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్, కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు జెవిఆర్ ఓపెన్ కాస్ట్ ఫిట్ సెక్రటరీ ఎన్ రామారావు అధ్యక్షతన ,కొత్తగూడెం బ్రాంచ్ సెక్రటరీ ఎర్రబట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఐ ఎన్ టి యూ సి ఆవిర్భావ వేడుకలు జే.వి.ఆర్ ఉద్యోగస్తుల ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఐ.ఎన్.టి.యూ.సీ జాయింట్ సెక్రటరీ ఎర్ర భాస్కర నాగ ప్రకాష్ ,సీనియర్ నాయకులు చెన్నకేశవ , ఆర్గనైజింగ్ సెక్రటరీ సమ్మయ్య, అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు కోటి, ఐవీ రెడ్డి, సురేష్, సందీప్ కిరణ్, బాలకృష్ణ ,లింగమూర్తి, తిరుమల నాగేందర్ ,చంద్రశేఖర్ మైనింగ్ స్టాఫ్ ,నాయకులు రామస్వామి, ఖాజా తదితర ఐ ఎన్ టి యూ సి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మన గెలుపు చారిత్రలో నిలవాలి

**-గత ఎన్నికల్లో తిరుగులేని విజయాన్ని అందించారు**
**-కేసీఆర్ నాయకత్వంలో వందేళ్ల అభివృద్ధిని పదేండ్లలోనే సాధించాం..**
**-బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ**
**-హాజరైన పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధు, మాజీ మంత్రి పువ్వాడ, ఎంపీ వద్దిరాజు**







**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఖమ్మం పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రజల ఆశీర్వాదంతో, కార్యకర్తలు, నాయకుల కృషితో నేను సాధించబోయే విజయం చరిత్రలో నిలిచిపోవాలని బీఆర్ఎస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఖమ్మంలోని బీఆర్ఎస్ భవన్‌లో కార్పొరేషన్‌లోని వివిధ డివిజన్‌ల స్థాయి ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ గెలుపులో కార్యకర్తలదే ప్రధాన పాత్ర అన్నారు. నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి గెలుపు సాధించాలని అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో కేసీఆర్ సారథ్యంలో కేవలం పదేండ్లలోనే వందేండ్ల అభివృద్ధిని సాధించుకున్నామని అన్నారు. ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ చేసిన ఉచిత హామీలు, అమలు వీలుకాని వాగ్దానాలతో ప్రజలు నమ్మి నిలువునా మోసపోయారని అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా దేశంలో మరెక్కడా లేని విధంగా అనేక బృహత్తర సంక్షేమ పథకాలు అమలుచేశామని నామ అన్నారు. దేశానికే ఆదర్శవంతమైన పథకాలు అమలుచేసిన చరిత్ర ఒక్క కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మి మోసపోయామని కేవలం ఐదు నెలలల్లోనే గుర్తించారని అన్నారు. రైతులకు రైతుబంధు, రుణమాఫీ, మహిళలలకు రూ.2500లు, కల్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం, తదితర పథకాలన్నీ నీరుగారి పోయాయని అన్నారు. కేసీఆర్ హయాంల రెప్పపాటు కూడా పోని కరెంట్ ప్రస్తుతం కరెంట్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సంక్షేమ పథకాలు అమలు కావాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థుల గెలుపు కాంగ్రెస్‌కు గుణపాఠం కావాలని అన్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఆర్జేసీ కృష్ణ, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ తో పలువురు కార్పొరేటర్లు, బి.ఆర్. ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాన్న గెలుపే లక్ష్యంగా..తనయుల ప్రచారం

-ప్రచారంలో దూసుకుపోతున్న ఎంపీ నామ కుమారులు
-మనవడా.. నీవు నామా గారి బాబువా...ప్రచారంలో ఓ అవ్వ ఆప్యాయంగా పలకరింపు...
-మా నాన్నగారి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో పార్లమెంట్ కు పంపండి...
-స్థానికేతరులను, ఇతర పార్టీల వారిని మాటలను నమ్మకండి
-కేంద్రం నుంచి నిధులు రప్పించి అభివృద్ధి పరచడంలో మా నాన్నగారిది ప్రత్యేక స్థానం.
-ఖమ్మం 55వ డివిజన్లో బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ లోక్ సభ అభ్యర్థి నామా తనయులు పృథ్వీతేజ, భవ్యతేజ, సాయిరాంల విస్తృత ప్రచారం...







**ఖమ్మం, సూర్య ప్రతినిధి..**
బిఆర్ ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ లోక్ సభ అభ్యర్థి నామా నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ... నామా నాగేశ్వరరావు తనయులు పృధ్వీ తేజ, భవ్యతేజ, సాయిరా%శీ%లు శుక్రవారం సాయంత్రం ఖమ్మం నగరంలోని 55వ డివిజన్ లో విస్తృత ప్రచారం నిర్వహించారు.. ప్రచారంలో భాగంగా ఓటర్లు నామ నాగేశ్వరరావు తనయులను ఇక్కడి ఓటర్లు స్వయంగా చూసి..బాబు.. నీవు.. నామ గారి బాబువా... అని ఆప్యాయంగా పలకరించి మీ నాన్నగారు మాకు బాగా పరిచయమని కుటుంబ సభ్యులవలె ఆదరిస్తూ.. మాఓటు నామ గారి కారు గుర్తుకే వేస్తాం..మీరు నిశ్చింతగా ఉండండి..అని ప్రతిచోట ఓటర్లు ఎంపి అభ్యర్థి నామ తనయులకు ఆప్యాయంగా బదిలిస్తుంటే నామా గెలుపు నల్లేరుపై నడకేనని అక్కడి ప్రజలు పేర్కొ%శీ%టున్నారు....ఎంపి అభ్యర్థి బరిలో నిలిచిన ఇతర పార్టీల నాయకులు స్థానికులు కాదని.. మా నాన్నగారు స్థానికులు అని..మా నాన్నగారి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో పార్లమెంటుకు పంపాలని వారు ఓటర్లను కోరారు.. ఓటర్లను ఓటు అభ్యర్థిస్తూ బిఆర్ఎస్ పార్టీకి చెందిన కరపత్రాలను ఓటర్లకు అందజేస్తూ గడప గడపకు వెళ్లి నామ విజయాన్ని కాంక్షిస్తూ.. విస్తృత ప్రచారం నిర్వహించారు..ఈసందర్భంగా ప్రతి చోట ఓటర్లు నామా నాగేశ్వరరావు తనయుల ప్రచారం మరియు వారి ఆప్యాయతానురాగాలను చూసి.. ఓటర్లు విశేష స్పందన కనబరిచారు..ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు మోతారపు సుధాకర్, మధు రమేష్, ప్రసాద్ లు తో పాటుగా స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు

**-సమక్షంలో సొంత గూటికి వచ్చిన రుద్ర ప్రదీప్**









**ఖమ్మం: సూర్య ప్రతినిధి..**
బిజెపి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు సమక్షంలో బిజెపి నేత రుద్ర ప్రదీప్ బీఆర్ఎస్ నుంచి సొంత గూటికి తిరిగి బీజేపీలో చేరారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని చర్చి కాంపౌండ్ నుంచి పార్టీ అభ్యర్థి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రారంభించడానికి ముందు ప్రదీప్ కు పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రదీప్ తో పాటు 24 డివిజన్ కు చెందిన పలువురు కార్యకర్తలు బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, అల్లిక అంజయ్య, డాక్టర్ శీలం పాపారావు, మోత్కూరి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నుంచి ఓటు ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
శుక్రవారం నుండి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ చేపట్టినట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శుక్రవారం రిటర్నింగ్ అధికారి, స్థానిక సహకార నగర్ లో పర్యటించి, అక్కడ నిర్వహించబడుచున్న హెూం ఓటింగ్ ప్రక్రియను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘం 85 సంవత్సరాలు పైబడిన వారికి, దివ్యా%శీ%గులు, ఎవరైతే ఓటుహక్కు వినియోగానికి పోలింగ్ కేంద్రానికి రాలేక పోతారో, అట్టి వారికి వారి ఇంటి వద్దకే వచ్చి, ఓటుహక్కు కల్పిస్తున్నట్లు తెలిపారు. మొబైల్ పోలింగ్ కేంద్రం ద్వారా పోస్టల్ బ్యాలెట్ పద్ధతిన హెూం ఓటింగ్ చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఖమ్మం జిల్లాకు సంబంధించి, ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ నుండి 166 మంది సీనియర్ సిటీజేన్స్, 183 మంది దివ్యా%శీ%గులు, 206 మంది ఎస్సెన్షియల్ సర్వీసెస్ వారికి, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ కి సంబంధించి 111 మంది సీనియర్ సిటీజేన్స్, 188 మంది దివ్యా%శీ%గులు, 109 మంది ఎస్సెన్షియల్ సర్వీసెస్ వారు, మధిర అసెంబ్లీ సెగ్మెంట్ కి సంబంధించి 190 మంది సీనియర్ సిటీజేన్స్, 217 మంది దివ్యా%శీ%గులు, 123 మంది ఎస్సెన్షియల్ సర్వీసెస్ వారు, వైరా అసెంబ్లీ సెగ్మెంట్ల కి సంబంధించి 205 మంది సీనియర్ సిటీజేన్స్, 92 మంది దివ్యా%శీ%గులు, 113 మంది ఎస్సెన్షియల్ సర్వీసెస్ వారు, సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ కి సంబంధించి 220 మంది సీనియర్ సిటీజేన్స్, 226 మంది దివ్యా%శీ%గులు, 155 మంది ఎస్సెన్షియల్ సర్వీసెస్ కి చెందిన మొత్తంగా 2504 ఓటర్ల నుండి 12డి ద్వారా దరఖాస్తు స్వీకరించి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ చేపడుతున్నట్లు ఆయన అన్నారు. 49 రూట్లు, 50 బృందాలను ఏర్పాటు చేసినట్లు, శుక్రవారం నుండి ఈ నెల 8 వరకు ఈ ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు ఆయన అన్నారు. హెూం ఓటింగ్ కు ముందస్తుగా షెడ్యూల్ రూపొందించి, అట్టి షెడ్యూల్ సంబంధిత ఓటర్, పోటీచేసే అభ్యర్థులకు ముందస్తుగా సమాచారం అందజేస్తున్నట్లు ఆయన అన్నారు. షెడ్యూల్ ప్రకారం హెూం ఓటింగ్ కు వెళ్లిన సందర్భంలో ఒకవేళ ఓటరు అందుబాటులో లేకపోతే, రెండోసారి సమాచారం ఇచ్చి ఇంటికి వెళ్లి ఓటింగ్ చేపడతామన్నారు. రహస్య ఓటింగ్ కు ఎక్కడ దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఏరోజుకారోజు పోలైన, పోల్ కానీ పోస్టల్ బ్యాలెట్లను సంబంధిత సహాయ రిటర్నింగ్ అధికారికి అందజేస్తారని, సహాయ రిటర్నింగ్ అధికారి పూర్తి భద్రతతో వాటిని భద్రపరుస్తారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సహాయ రిటర్నింగ్ అధికారి, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు, తదితరులు వున్నారు.



# ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలి

**అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆదర్శ్ సురభి**

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
ఎన్నికల విధులు నిర్వహించే ప్రతిఒక్క సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి తెలిపారు. శుక్రవారం ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించి ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి తన ఓటును ఉపయోగించుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు ఎంతో విలువైనదని, ఓటుహక్కును అర్హులైన వారందరూ ఖచ్చితంగా వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ లో ఆయన ఫోటో






తీసుకొని కలెక్, ఖమ్మం కు ట్యాగ్ చేశారు. ఎన్నికల పండుగను పురస్కరించుకుని సెల్ఫీ పాయింట్ లు ఏర్పాటుచేసినట్లు, ఇట్టి సెల్ఫీ పాయింట్ లో ఫోటో దిగి, ఏ%ఎశీశ్రీశ్రీవష్శీతీబిని౨ఎ% కు ట్యాగ్ చేయాలని, ఇట్టి పోటీలో రూ. 20 వేల నగదు బహుమతిని పొందవచ్చని ఆయన తెలిపారు.

# మండుతున్న ఎండలు

## అధిక ఉష్ణోగ్రతలతో అల్లాడిపోతున్న ప్రజలు

## ఉక్కపోతతో జనం బెంబేలు

## వడగాలులతో తస్మాసు జాగ్రత్త: డా. స్రవంతి



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
రాష్ట్ర వ్యాప్తంగా గత వారం రోజుల నుండి బాలుడు భగభగ మండుతూ ప్రజలపై తీవ్ర రూపం దాల్చుతున్నాడు సూర్యోదయం నుండే నిప్పుల కొలిమిలా మండుతున్నాడు ఎర్రని నిప్పు తునకలా ఉదయం ఏడు గంటలకే ఉదయిస్తూ సాయంత్రం 6 గంటల వరకు ప్రభావం చూపడంతో రహదారి ప్రాంతాల్లో అగ్గి మంటలు వ్యాపించడంతో ప్రజలు బయటికి రావడానికి తల్లడిల్లిపోతున్నారు. మండల వ్యాప్తంగా శు క్రవారం సూర్యుడు నిప్పుల కొలిమిలా భగభగ మండుతూ 44 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. వివిధ పనులు నిమిత్తం బయటకి వెళ్లేవారు ఎండ తీవ్రతకు మంచం ఎక్కే పరిస్థితులు న్నాయని మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. బయటికి వెళ్లేవారు తెల్లవారుజామున వెళ్లి ఉదయం 9 గంటల లోపు తిరిగి ఇంటికి వచ్చేలా చూసుకోవాలని పలువురు కోరుతున్నారు. అగ్గి మంటలను తలపిస్తున్న ఎండలు మండలంలో అతలాకులమై రోడ్లు మొత్తం నిర్మానుషంగా మారాయి. ఎండల ప్రభావంతో వడదెబ్బ తగిలి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉన్నాయని వైద్యులు తెలుపుతున్నారు. ముఖ్యంగా అనారోగ్యంతో ఉన్నవారు, వృద్ధులు, చిన్నపిల్లలు బయటికి రాకుండా ఉంటే మంచిదని మండల అధికారులు సూచిస్తున్నారు.

### వడదెబ్బ లక్షణాలు:

తలనొప్పి, తల తిరగడం, తీవ్రమైన జ్వరం కలిగి ఉండడం, మత్తునిద్ర, కలవరింతలు, ఫిట్స్ పాక్షిక లేదా పూర్తిగా అపస్మాక స్థితిలోకి వెళ్లిపోవడం వంటి లక్షణాలు వుంటే వడదెబ్బ తగిలినట్టే.

### వడదెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

వడదెబ్బకు గురైన వ్యక్తులను వెంటనే శీతల ప్రాంతానికి చేర్చాలి. చల్లని నీటితో ముంచిన తడిగుడ్డతో శరీరం అంతా తుడుస్తూ ఉండాలి. ఐస్ ఫ్యాక్స్ లాంటివి శరీరంపై మసాజ్ చేయాలి. శరీరంలో ఉష్ణోగ్రత 0ళీ ల కంటే తక్కువ వచ్చేంతవరకు తుడుస్తూ ఉండాలి. గాలి ఆడే విధంగా ఫ్యాన్ కింద ఉంచాలి. తరచూ పేషెంట్ స్పృహ ఉండే విధంగా పలకరిస్తూ ఉండాలి. వడదెబ్బ తగిలిన వారంలో ఆశించిన మార్పు రాకపోతే వెంటనే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలి. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని ప్రజలకు ఆరోగ్యపరమైన ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే ఆరోగ్య కేంద్రానికి రావాలని కోరారు.

### ఎండ తీవ్రత పట్ల తస్మాస్ జాగ్రత్త... డా. స్రవంతి

బుధవారం రోజు నుండి మండలంలో రోజు రోజు ఎండ తీవ్రత ఎక్కువై వడదెబ్బ తగిలే అవకాశం ఉందని తస్మాత్ జాగ్రత్త అనే మండల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ స్రవంతి అన్నారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు బయటికి వెళ్లే క్రమాలు బడుగు తప్పనిసరిగా వాడాలి వదిన తెల్లటి లేదా లేత రంగు కాటన్ దుస్తులను ధరించాలి నెత్తి మీద టోపీ లేదా రోమాలు పెట్టుకోవాలి ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో మంచినీటిని ఎక్కువగా తెలుసుకోవాలి. ఉప్పు కలిపిన మజ్జిగ గ్లూకోజ్ ఓఆర్ఎస్ ఎక్కువగా తినాలి చల్లని వాతావరణంలో చెట్టు నీడ కింద ఉండాలి ఇంటి బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలి అన్నారు.



# పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకోవాలి

## జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
ఎన్నికల విధుల సిబ్బంది ప్రతి ఒక్కరు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. రిటర్నింగ్ అధికారి, శుక్రవారం ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పాలేరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలను సందర్శించి, పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలించారు. మొత్తం పోస్టల్ బ్యాలెట్ జారీ, ఓటింగ్ అడిగి తెలుసుకున్నారు. ఫెసిలిటేషన్ కేంద్రఏర్పాట్లు, ప్రవేశం, నిష్క్రమణ, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. రాజకీయ పార్టీల ఏజెంట్లు కేంద్రంలో ఉన్నది లేనిది అడిగి తెలుసుకుని, వారికి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ గురించి వివరించారు. రెండేసి కౌంటర్లు ఏర్పాటుచేసినట్లు, అవసరమైతే కౌంటర్లు పెంచి, త్వరితగతిన ఓటింగ్ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సాధారణ పోలింగ్ కేంద్రంలో చేపట్టాల్సిన చర్యలను తీసుకోవాలని ఆయన తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ పత్రాలు, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని ఆయన అన్నారు.ఈ సందర్భంగా సహాయ రిటర్నింగ్ అధికారి, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, సహాయ రిటర్నింగ్ అధికారి, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు కౌలు రైతు మృతి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్**



పెనుబల్లి మండలంలో పిడుగు పాటు గురై కౌలు రైతు మృతి చెందాడు. పెనుబల్లి మండలం కందిమల్ల వారి బంజర్ గ్రామానికి చెందిన ఎనికపల్లి పూర్ణ చంద్రరావు (35) తన గేదెలను ఇంటికి తోలుకొస్తుండగా అకస్మాత్తుగా వాతావరణం మారి ఉరుములు మొదలైయ్యాయి. అదే సమయంలో పిడుగు పడటంతో పిడుగు పాటుకు గురై పూర్ణ చంద్ర రావు మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు వున్నారు. పూర్ణ చంద్రరావు మృతితో కెఎం బంజర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# కమలం గెలుపు ఖమ్మం అభివృద్ధికి మలుపు

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** కమలం గెలుపు ఖమ్మం అభివృద్ధికి మలుపు అని రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొంతు జ్వాలా నరసింహారావు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోళ్ల బిక్షపతి లు అన్నారు. శుక్రవారం రాత్రి మండల పరిధిలోని రావినూతల గ్రామంలో 117 బూతులలో బూత్ అధ్యక్షుడు తాళ్లూరి కిషోర్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఎన్నికల ప్రచారాన్ని గడపగడపకు తీసుకువెళ్లి ఓటర్లకు దేశంలో ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పిస్తూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రతినిధిగా ఖమ్మం బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావుకు, తమ అమూల్యమైన ఓటు కమలం గుర్తుకు వేసి గెలిపించి ఢిల్లీకి పంపాలని కమలం తోనే ఖమ్మం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తాళ్లూరు సురేష్, జంపాల రవి, జిడుగు వెంకటేశ్వర్లు, కాలసాని పరశురాం, దొంతు రాధాకృష్ణ మరీదు రామారావు తదితరులు పాల్గొన్నారు.



# బి.ఆర్.ఎస్ కు బిగ్ షాక్

## కాంగ్రెస్ లో చేరిన మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు






**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం లో బిఆర్ఎస్ కు బిగ్ షాక్ తగిలింది. నగర మేయర్ పునుకొల్లు నీరజ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా పార్టీ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ,11వ డివిజన్ కార్పొరేటర్ సరిపూడి రమాదేవి సతీష్,13 డివిజన్ కొత్తపల్లి నీరజ లకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వాళ్ళ దుర్గ ప్రసాద్ నగర అధ్యక్షులు జావేద్ ,జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,సాదు రమేష్ రెడ్డి పాలేపు వెంకటరమణ, కార్పొరేటర్లు,తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కృష్ణ లహరిని అభినందించిన కలెక్టర్ గౌతమ్

## గురుకుల పాఠశాల విద్యార్థినికి సన్మానం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్:**
పదవ తరగతి 2023 - 24 విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన గురుకులం విద్యార్థినిని ఖమ్మం జిల్లా కలెక్టర్ విపీ గౌతమ్ అభినందించారు. పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామంలోని మహాత్మ జ్యోతిబా పూలె బాలికల గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసించి ఈ నెల 30 న విడుదలైన యస్ యస్ సి ఫలితాలలో ముత్తగూడెం గ్రామానికి చెందిన తిరుమలశెట్టి కృష్ణలహరి 10/10 జీపీఏ సాధించింది. ఈ సందర్భంగా ప్రభుత్వ గురుకులాలలో 10/10 సాధించించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను సన్మానించగా లంకపల్లి గురుకుల పాఠశాల నుండి తిరుమలశెట్టి కృష్ణ లహరి ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గౌతమ్ శాలువా తో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని కృష్ణ లహరి మాట్లాడుతూ సాఫ్ట్ ఇంజనీర్ అవ్వడమే తన లక్ష్యమని తెలిపింది.

# మున్నేరు నది కి ఇరువైపులా నిర్మిస్తున్న సి.సి ప్రొటెక్షన్ వాల్ పై మంత్రి తుమ్మల సమీక్ష సమావేశం





**ఖమ్మం, (సూర్య బ్యూరో) :**
మున్నేరుకి ఇరువైపులా నిర్మిస్తున్న సీసీ ప్రొటెక్షన్ వాల్ పనులపై నిర్మాణ సంస్థ ప్రతినిధులతో రాష్ట్ర వ్యవసాయ,సహకార, చేనేత, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. నదిని రక్షించుకుంటూనే నదికి ఇరువైపులా గృహాలు నిర్మించుకున్న వారితో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం వలన మున్నేరు కి ఇరువైపులా ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొనెలాగ నిర్మాణం చేపట్టాలని, వాల్ నిర్మాణం ప్రారంభం అయ్యే గోళ్ళపాడు ఆనకట్ట నుండి చివరి ప్రకాష్ నగర్ ఆనకట్ట వరకు నిత్యం నీరు నిలువ వుండేలా చర్యలు తీసుకోవాలి,అవసరమైతే మధ్యలో చిన్న చిన్న చెక్ డ్యాముల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. ఖమ్మంలో నానాటికి పెరుగుతున్న ట్రాఫిక్ దృష్టిలో పెట్టుకొని బైపాస్ రోడ్డు నుండి ప్రకాష్ నగర్ బ్రిడ్జీ వరకు ప్రొటెక్షన్ వాల్ ను అనుకుని డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. వాల్ నిర్మాణం వలన తలెత్తే డ్రైనేజీ సమస్యల విషయంలో మున్సిపల్ కార్పొరేషన్ ఇంజినీర్లతో చర్చించి సమస్యల పరిష్కారం చేసుకోవాలని అంతే కాకుండా రోడ్లు భవనాల శాఖ,పంచాయితీ రాజ్, ఇరిగేషన్, విద్యుత్, పోలీస్, కేబుల్స్ విషయంలో బి.ఎస్.ఎన్.ఎల్ వంటి అన్ని శాఖల అధికారులు సమావేశం ఏర్పాటు చేసి వాల్ నిర్మాణం వలన భవిష్యత్తులో నగరం మీద ఎలాంటి ఒత్తిడి లేకుండా చూడాలని సూచించారు. నిర్మాణ పనుల విషయంలో ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే నా దృష్టికి తీసుకురావాలని కలక్టర్ తో మాట్లాడి సమస్యలు పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని నిర్మాణ సంస్థ ప్రతినిధులకు హామీ ఇచ్చారు.

# పర్యావరణ పరిరక్షణలో సర్వరాయ

**సూర్య ఎఫెక్ట్**

### కాకర్లపల్లి ఊర చెరువు పూడికతీత

### సూర్య యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపిన రైతులు

### సూర్య పత్రికను అభినందించిన ఎం.ఎల్.ఏ మట్టా దంపతులు,ప్రజలు,పర్యావరణ ప్రేమికులు



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**
పట్టణంలోని సిద్ధారం రోడ్ నందు గల శ్రీ సర్వారాయ షుగర్స్ బాటిలింగ్ యూనిట్ కిన్లే ప్లాంట్ యాజమాన్యం పర్యావరణ పరిరక్షణ లో భాగంగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆక్టివిటీలో బాగంగా మండల పరిదిలోని కాకర్లపల్లి గ్రామంలో గల ఊర చెరువు నందు 22.5 ఎకరములలో 54500 క్యూబిక్ మీటర్స్ పూడిక తీత పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. పూడికతీత ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరిగి, భూగర్భ జల రీఛార్జ్ మెరుగుపడుట, పంట దిగుబడి సామర్థ్యం పెరుగుతుందని తెలియజేశారు. సర్వరాయ షుగర్స్ బాటిలింగ్ యూనిట్ పర్యావరణ పరిరక్షణ ,భూగర్బ జలాలు అడుగంటుతున్న విషయంలో గత కొన్ని రోజుల నుండి సూర్య వరుస కథనాలను ప్రచురించిన విషయం పాఠకులకి విధితమే సూర్య కథనాలకు సానుకూలంగా స్పందించిన యాజమాన్యం చెరువు పూడికతీత పనులు చేపట్టటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తూ సూర్య యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ దంపతులు సూర్య ప్రతికను అభినందించారు. సమాజంలో జరుగుతున్న అక్రమాలు,అన్యాయాలు వెలికితీయటమే కాకుండా ,కార్పోరేట్ కంపెనీలు సైతం ప్రజలకు మంచి చేయాలనే విధంగా కథనాలను అందించటం వాటికి కార్పోరేట్ కంపెనీలు కూడా సానుకూలంగా స్పందించటం అభినందనీయమన్నారు. అదేవిధంగా పర్యావరణ ప్రేమికులు సైతం సూర్య కథనాలు ప్రజలను మేల్కొలిపేలా ఉండటమే కాకుండా ప్రతి ఒక్కరికి సమాజంపై బాద్యతను గుర్తుచేస్తున్నాయని,భవిష్యత్తులో మరిని మంచి కథనాలు ప్రజల అభివృద్ధి కోసం రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తువల్లి మండల ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజినల్ ఇంజనీర్ , శ్రీ సర్వారాయ షుగర్స్ లిమిటెడ్, బాటింగ్ యూనిట్ యాజమాన్యం, కాకరపల్లి గ్రామ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు సమర్ధవంతంగా నిర్వహించాలి



## జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**
భారత ఎన్నికల కమీషన్ జారీ చేసిన నిబంధనల ప్రకారం పకడ్బందీగా పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ విధులు నిర్వహించాలని, అందుకు పూర్తిగా సన్నద్ధం కావాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం రిటర్నింగ్ అధికారి, స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ ప్రభుత్వ కళాశాలల్లో పోలింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మే 13న జరిగే పోలింగ్ ను విజయవంతం చేసేందుకు పోలింగ్ అధికారులు ఎన్నికల కమీషన్ నిబంధనలు, మార్గదర్శకాలపై అవగాహన కలిగి, సమస్య ఉత్పన్నమైతే అనుసరించాల్సిన విధి, విధానాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ అధికారులు ఉదయం మాక్ పోలింగ్ నిర్వహించాలని, పోలింగ్ ఏజెంట్లు రాని పక్షంలో 15 నిమిషాలు వేచి చూసి తర్వాత మాక్ పోలింగ్ నిర్వహించాలని, పోలింగ్ రోజు ప్రతి రెండు గంటలకు పోలింగ్ కేంద్రంలో నమోదవుతున్న పోలింగ్ శాతం వివరాలను అందజేయాలని, పోలింగ్ ముగిసే సమయంలో నిబంధనలను పాటిస్తూ అవసరమైన రిపోర్టులు అందజేయాలని, పోలింగ్ సమయంలో ఇబ్బందులు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. ఇవిఎం యంత్రాలపై పీవో, ఏపీవో, ఓపివో లందరికి హ్యాండ్స్ ఆన్ శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించినట్లు, సమన్వయంతో విధులు నిర్వర్తించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ నోడల్ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, తహశీల్దార్లు, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 10 నుంచి కారేపల్లి సాయిమందిర వార్షికోత్సవాలు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



కారేపల్లిలోని సాయిబాబా ఆలయ 25వ వార్షికోత్సవాలు ఈనెల 10 తేది నుండి 12వ తేది వరకు మూడు రోజుల పాటు నిర్వహించటానికి ఆలయ కమిటీ నిర్ణయించిందని ఆలయ అర్చకులు నాగసాయిశర్మ తెలిపారు. వార్షికోత్సవాలకు సంబంధించి ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం అవిష్కరించారు. 10వ తేదిన మంగళతోరణం,గణపతి పూజ, వాస్తు, నవగ్రహ పూజలతో వార్షికోత్సవాలు ప్రారంభమవుతాయని ప్రతి రోజు సాయిబాబాకు మూడు హారతులు ఉంటాయన్నారు. 11వ తేదిన సమర్ధసద్గురు సాయినాధుని అష్టోత్తర శత కలాశాభిషేకం, 54 పర్యాయాలు శ్రీసాయి, హనుమాన్ చాలిసా పారాయణం, సామూహిక సాయిసత్య వ్రతములు ఉంటాయన్నారు. చివరిరోజు 12వ తేదిన పూర్ణాహుతి,అన్నదానం, స్వామి వారి ఊరేగింపు ఉంటుందని తెలిపారు. భక్తులు వార్షిక ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

## ఐ ఎన్ టి యుసి ఆవిర్భావ వేడుకలు




**సత్తుపల్లి, సూర్య టౌన్ న్యూస్**

ఐ ఎన్ టి యు సి 77వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని జెండా ఆవిష్కరించి యూనియన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో చల్లగుళ్ళ నరసింహారావు, గాదె చెన్నారావు, కమల్ పాషా, కొప్పుల నరేందర్ రెడ్డి, ఐ శ్రీనివాసరావు, ఐ ఎన్ టి యు సి నాయకులు పాల్గొన్నారు.

## శనివారం నుంచి రోజుల పాటు గాంధీపురం రైల్వే గేటు మూత...

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని ఖమ్మం–ఇల్లందు ప్రధాన రహదారిలోని గాంధీపురం రైల్వే గేటును శనివారం నుండి వారం రోజుల పాటు మూసివేస్తున్నట్లు కారేపల్లి రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ ప్రకటించారు. దీనికి సంబంధించి సింగరేణి తహసీల్దార్ లేఖను రైల్వే అధికారులు లేఖను అందజేశారు. గాంధీపురం రైల్వే గేటు(5కేకే) వద్ద రైల్వే ట్రాక్, రోడ్డు అత్యవసర మరమ్మతుల దృష్ట్యా గేటును ఈనెల 10 తేది వరకు మూసివేయటం జరుగుతుందని ప్రకటనలో పేర్కొన్నారు. ఖమ్మం –ఇల్లందు వయా గాంధీపురం వెళ్ళు వాహనదారులు కారేపల్లి మీదుగా ఇల్లందు వెళ్లాలని సూచించారు.

## ఇందిరమ్మకు చిత్రపటానికి నాయకుల నివాళ్లు...



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం రూరల్ ఎస్సైగా పని చేస్తున్న పుష్పాల రామారావు మాతృమూర్తి పుష్పాల ఇందిరమ్మ ఇటీవల మృతి చెందారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా ములకలపల్లిలోని ఇందిరమ్మ ఇంటిని మంగళవారం ఆత్మ కమిటీ మాజీ చ్కెర్మన్ ముత్యాల సత్యనారాయణ,ప్రముఖ వ్యాపార వేత తుళ్లూరి వెంకటేశ్వర్లు(పత్తిబాబు) సందర్శించారు. ఇందిరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి వారు నివాళ్లు అర్పించారు. ఎస్సై రామారావు, ఆయన సోదరులను కలిసి సానుభూతిని తెలిపారు.

## పిడుగుపాటుకు కౌలు రైతు మృతి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

పెనుబల్లి మండలంలో పిడుగు పాటు గురై కౌలు రైతు మృతి చెందాడు. పెనుబల్లి మండలం కందిమల్ల వారి బంజర్ గ్రామానికి చెందిన ఎనికపల్లి పూర్ణ చంద్రరావు (35) తన గేదెలను ఇంటికి తోలుకొస్తుండగా అకస్మాత్తుగా వాతావరణం మారి ఉరుములు మొదలైయ్యాయి. అదే సమయంలో పిడుగు పడటంతో పిడుగు పాటుకు గురై పూర్ణ చంద్ర రావు మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు వున్నారు. పూర్ణ చంద్రరావు మృతితో కెఎం బంజర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మండుతున్న ఎండలతో జాగ్రత్త : వైద్యశాఖ

### వడదెబ్బ బారిన పడకుండా రక్షించుకుందాం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్:**

మండుతున్న ఎండలకు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులు సూచించారు. పెనుబల్లి మండలం విఎం బంజర్ బస్టాండ్ ఆవరణలో ఓఆర్ఎస్ కార్నర్ శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లంకాసాగర్ వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వడదెబ్బ లక్షణాల గురించి నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. గడచిన మూడు రోజుల నుండి తీవ్రమైన వడ గాలులు 40 డిగ్రీ సెంటిగ్రేడ్ పైన ఎండ తీవ్రత ఉన్నందున మండల ప్రజలకు, ప్రయాణికులకు ప్రత్యేకమైన ఆరోగ్య సూచనలు తెలియజేసారు. ముఖ్యంగా వడదెబ్బ నివారణకు గాను ముఖ్యమైన అవసరాలకు మాత్రమే బయటకు రావాలని ఉదయం 11 నుండి నాలుగు గంటల మధ్యలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఎవరు బయటకు రావద్దని సూచించారు. తప్పని పరిస్థితులలో సూర్య రస్మి నేరుగా పడకుండా జాగ్రత్త పడటం సరిపడా నీరు త్రాగడం అవసరాన్ని బట్టి కొబ్బరి నీళ్లు ఉప్పు పంచదార నిమ్మరసంతో కలిపిన నీరు తాగితే మంచిదని అన్నారు. మండలంలోని అన్ని ఉప కేంద్రాలలో గ్రామాలలో ఆరోగ్య కార్యకర్తల దగ్గర ఆశా కార్యకర్తల దగ్గర ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచడం జరిగినది కావున ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఇప్పుడున్న తీవ్రమైన ఉష్ణోగ్రతలను బట్టి మధ్యాహ్నం ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని ఎండలో పనిచేయడం చేయకూడదని ఆల్కహాల్ టీ కాఫీ స్వీట్స్ కూల్డ్రింక్స్ తీసుకొకూడదని తెలిపారు.

వడదెబ్బ లక్షణాలు శరీరం యొక్క ఉష్ణోగ్రత 40 డిగ్రీ సెంటిగ్రేడ్ పైన ఉండటం శరీరం చెమట పట్టడం దాహం వేయడం మగతగా ఉండటం బలహీనంగా ఉండటం, తల తిప్పడం కండరాలు పట్టివేయడం వంటి లక్షణాలు ఉన్నప్పుడు వడదెబ్బగా భావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి లంక సాగర్ వైద్య సిబ్బంది సిహెచ్ఓ కళావతి, హెచ్ ఎస్ ప్రకాష్ రావు, నాగేశ్వరరావు, పొట్టెమ్మ, ఆరోగ్య కార్యకర్త మంగతాయమ్మ ఆశా రాణి పాల్గొన్నారు,

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్లో చేరిన ప్రముఖ న్యాయవాది...

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి మే3)మండలం ఎర్రబోడు కు చెందిన ప్రముఖ న్యాయవాది, బిఆర్ఎస్ నాయకులు నర్సింగ్ శ్రీనివాసరావు వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం లోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నర్సింగ్ శ్రీనివాసరావుకు కాంగ్రెస్ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నర్సింగ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ తన మాతృ సంస్థలోకి రావడం శుభ పరిణామం అని, కారేపల్లి మండల అభివృద్ధికి ఎమ్మెల్యే శక్తివంచన లేకుండా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గార్ల ఒడ్డు సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వర్లు, కారేపల్లి సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, కాంగ్రెస్ నాయకులు బాణోత్ రామ్మూర్తి నాయక్, కడియాల సుధాకర్ ,ఈసాల నాగేశ్వరరావు, ధారావత్ వినోద్ నాయక్, భూక్యా సైదా,ధారావత్ బద్దూలాల్, దూడ అర్జున్ రావు, యడ్లపల్లి రాము పాల్గొన్నారు.

## మధిరలో ఓటు ఫ్రమ్ హెూం విజయవంతం




పరిశీలించిన ఖమ్మం ఆర్డీవో గణేష్, మధిర తాసిల్దార్ వెంకటేశ్వర్లు

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణలో ఎన్నికల సంఘం మొదటిసారి అమలు చేసిన హెూం ఓటింగ్ (ఓట్ ఫ్రమ్ హెూం) విధానంవిజయవంతమైంది. పోలింగ్ కేంద్రానికి వెళ్లలేని వృద్ధులు, దివ్యాంగులకు ఈ విధానం ఎంతగానో ఉపయోగపడింది. నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులు, దివ్యాంగులు కొన్ని సార్లు పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయలేకపోయేవారు. కానీ, ఇప్పుడు ఇంటి నుంచి ఓటు ద్వారా వారంతా ఓటు హక్కును వినియోగించుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం శుక్రవారం మధిర మరియు మండల పరిధిలో 75 సంవత్సరాలు దాటిన వృద్ధులు వికలాంగులు ఇంటి వద్దనే ఓటు హక్కును వినియోగించుకొనే అవకాశాన్ని కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఖమ్మం ఆర్డీవో గణేష్ మధిర తాసిల్దార్ వెంకటేశ్వర్లు దగ్గరుండి పరిశీలించారు.

## చిన్నారి ప్రాణాన్ని బలికొన్న నీటి సంపు

### ఆడుకుంటూ నీటి సంపులో పడి బాలుడు మృతి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్:**

మూడు సంవత్సరాల బాలుడు నీటి సంపులో పడి మృతి చెందిన విషాద ఘటన పెనుబల్లి మండలంలో చోటు చేసుకుంది. పెనుబల్లి మండలం లంక సాగర్ గ్రామంలో ఆడుకుంటూ ఇంటి ఆవరణంలో ఉన్న నీటి సంపులో పడి ధర్మసోతు నిఖిల్ సాయి చంద్ర (3) మృతి చెందాడు. ధర్మ సోతు కిరణ్ పద్మల దంపతులకు పెద్ద కుమారుడు శ్రావణ్, చిన్న కుమారుడు నిఖిల్ సాయి చంద్ర అను ఇద్దరు కుమారులు ఉన్నారు. తల్లి పద్మ చెప్పిన వివరాలు ప్రకారం ధర్మసోతు కిరణ్ లంక సాగర్ అడ్డరోడ్లోని రైస్ మిల్లులో పనికి వెళ్ళాడు. ఇంటిలోనే ఉండి ఇంటి పనులు చేసుకుంటున్న తల్లి పద్మ ఇద్దరు పిల్లలు ఆడుకుంటుండగా ఒక్కడే ఇంటిలోకి వచ్చిన పెద్ద కుమారుడు శ్రావణ్ ని తమ్ముడు గురించి ఆరా తీయగా సంపు వద్దకు వెళ్లి తల్లి చూడడంతో సంపులో పడి ఉన్న చిన్న కుమారుడిని హుటాహుటిన పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే బాలుడు మృతి చెందాడని వైద్యులు నిర్ధారించడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## బిఆర్ యస్ అభ్యర్థి గెలుపే లక్ష్యం..





ఖమ్మం సూర్య ప్రతినిధి
బిఆర్ యస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వర రావు గెలుపే లక్ష్యంగా బిఆర్ యస్ పార్టీ రఘునాథపాలెం మండలం ముఖ్య నాయకుల సమావేశంలో నాయకులకు దిశా నిర్దేశం చేసిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ , పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధు

ఖమ్మం,సూర్య ప్రతినిధి..

వచ్చే ఎన్నికల్లో బిఆర్ యస్ అందించిన సంక్షేమాన్ని ప్రతి గడపకు వెళ్లి వివరించాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం, గడచిన నాలుగు నెలల్లో కాంగ్రెస్ పార్టీ పై ప్రజలు విశ్వాసం కోల్పోయారని వివరించారు.మనం చేసిన పనులను వివరిస్తూ ప్రతి ఇంటిని, ఓటర్ ను కలిసి ఓటు అభ్యర్థించాలని కోరారు.ఖమ్మం పార్లమెంట్ సీటు బిఆర్ యస్ తప్పక గెలుస్తుందని, ప్రజల్లో మనకు మంచి ఆదరణ లభిస్తుంది అని చెప్పారు.సమయం తక్కువ ఉంది కాబట్టి మీ మీ ప్రాంతాల్లో ప్రతి ఓటర్ ను కలిసి ఓటు అభ్యర్థించాలని కోరారు.

## సీనియర్ జర్నలిస్ట్ పప్పుల వేణుగోపాల్ సతీమణిని పరామర్శించిన గుమ్మడి



ఖమ్మం టౌన్,మే 3,
ఖమ్మం నగరంలోని డా.రాజ కుమారి తల్లి పిల్లల హాస్పటల్ లో చికిత్స పొందుతూ మేజర్ ఆపరేషన్ అయిన సీనియర్ జర్నలిస్ట్ పప్పుల వేణుగోపాల్ సతీమణి ఆరేంపుల విద్యా కమిటీ చైర్మన్,గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు పప్పుల విజయను మాల మహానాడు ఖమ్మం జిల్లా ఐక్య వేదిక ఆధ్వర్యంలో పరామర్శించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మీ కుటుంబానికి అండగా ఉంటామని,మనో ధైర్యం కలిగి వుండాలని అన్నారు.అలాగే ఆపరేషన్ సక్సెస్ గా నిర్వహించిన డా.స్వర్ణకుమారి కి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఐక్య వేదిక జిల్లా నాయకులు గుమ్మడి కనకరాజు,చింతమాల సుందర్ రావు,కరాటే వేణు,జమ్మి వీరబాబు, పట్టేటి ఉదయ్,కొట్టే చార్లెస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సంచార వైద్య శిబిరం విజయవంతం



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):
ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ, ఖమ్మం బ్రాంచ్ చైర్మన్ డా. వెలిగేటి చంద్ర ొమోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో బోనకల్ ఉచిత సంచార వైద్య శిబిరం విజయ వంతంగా నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామానికి చెందిన 60 స%శీ%.ల వయస్సు పైబడిన స్త్రీ, పురుషులకు, వైద్యాధికారులు డా. హరినాథ్ బాబు, డా. నరసింహారావు, స్టాఫ్ నర్సు సింధుప్రియ లతో కూడిన వైద్య బృందం వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి 80 మంది గ్రామ ప్రజలకు అవసరమైన మందులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ వైస్ చైర్మన్ ఆర్. రవీందర్ రావు, కార్యదర్శి గుదిమళ్ళ సూర్యప్రకాశ రావు, రాష్ట్ర మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు సాధినేని జనార్ధనరావు, యన్ శ్రీనివాసరావు, జాన్ పుల్లయ్య, నాగుల్ మీరా, రెడ్ క్రాస్ యూత్ వాలంటీర్లు మరియు జిల్లా మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు ఈ సేవా కార్యక్రమములో పాల్గొని తమవంతు పూర్తి నిర్వహణా సహాయ సహకారాలు అందించారు.

# ఐ ఎన్ టి యు సి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన

### -మండల ఐఎన్టీయూసీ నాయకులు
### -ఎంపీ అభ్యర్థి రామసహాయం గెలుపు కోసం ప్రతి కార్మికుడు కష్టపడాలి
### -ఐఎన్టీయూసీ మండల అధ్యక్షుడు గోపి ఉపేందర్



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్
ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ ఆవిర్భవ దినోత్సవాన్ని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఐ ఎన్ టి సి మండల అధ్యక్షుడు గోపి ఉపేందర్,పట్టణ అధ్యక్షుడు మామిడి కృష్ణ,పట్టణ కార్యదర్శి కొండ ఉపేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ మండల అధ్యక్షుడు గోపి ఉపేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రామసాయం రఘురామిరెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ ఐఎన్టీయూసీ కార్మికులు ఇంటింటా ప్రచారం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐఎన్టీయూసీ కార్మికులకు అండగా ఉంటారని వెల్లడించారు.అత్యధిక మెజార్టీతో పార్లమెంటు సభ్యుడుగా రఘురాం రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య,నేలకొండపల్లి మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న,బీసీ సెల్ మండల అధ్యక్షుడు గుడి బోయిన వెంకటేశ్వర్లు,గాంధీ పదం మాజీ అధ్యక్షుడు రెడ్డి మల్ల బాబు రెడ్డి,సోషల్ మీడియా కోఆర్డినేటర్ పైడికత్తుల సుదర్శన్,మధు,రాజు వెంకన్న, కార్మికులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పలువురు నేతలు చేరిక







ఖమ్మం సూర్య ప్రతినిధి
మధిర నియోజకవర్గం బోనకల్లు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బైన్ని నాగేశ్వర్ రావు , పులుసు రవి , తూటికుంట గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పాపినేని మోహనరావు , గార్లపాడు గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ తాతా రామచంద్ర రావు , మరియు వారి అనుచరులు భారతీయ జనతా పార్టీ సిద్ధాంతలకు ఆకర్షితులై ఖమ్మం లోక్ సభ భాజపా అభ్యర్థి తాండ్ర వినోద్ రావు, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ సమక్షంలో బీజేపీ లో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, సిపిఎం నాయకులు మాట్లాడుతూ దేశంలో ఇప్పటివరకు ఎంతోమంది ప్రధానులు అయ్యారు కానీ కేవలం పది సంవత్సరాల కాలంలో భారతదేశం ప్రపంచంలో అన్నిదేశాలకు ఒక ఆదర్శంగా నిలిచిందంటే అది కేవలం నరేంద్ర మోదీ గారి వల్లనే అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భాజపా అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గెలుపును ఆపడం ఎవరి తరం కాదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ నాగేశ్వర్ రావు, మండల అధ్యక్షులు వీరపనేని అప్పారావు తదితర నాయకులు పాల్గొన్నారు..

## సంక్షేమపథకాలు మేనిఫెస్టోతో గ్రామ గ్రామాన విస్తృత ప్రచారం

### - పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి





ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్
మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఖమ్మం రూరల్ మండల 59వ డివిజన్ దానవాయిగూడెం,60వ డివిజన్ రామన్నపేట,తీర్థాల,పొలిశెట్టిగూడెం,పల్లెగూడెం,గూడూరుపాడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కందాళ ఉపేందర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న రోజుల్లో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మన పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు బెల్లం వేణు జడ్పిటిసి వరప్రసాద్ సుడా డైరెక్టర్ గూడ సంజీవరెడ్డి 60 డివిజన్ నిరంజన్ కుమార్ పిఏసిఎస్ చైర్మన్ ఆర్ఎస్ఎస్ వెంకన్న మారెమ్మ గుడి చైర్మన్ మట్ట వెంకటేశ్వరరావు బాలు నాయక్ అల్లం మాధవ రెడ్డి ముత్యం కృష్ణారావు కొమ్మరబత్తిని మురళి కళ్లెం సీతయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పగిడిపల్లి నాగేశ్వరరావు ఇంటికి కరెంట్ ఇవ్వండి

### - డాక్టర్ కేవీ. కృష్ణా రావు

**ఖమ్మం మే 3 :సూర్య మేజర్ న్యూస్**



నగరం లోని రామచంద్రయ్య ప్రాంతం లోని పగిడి పల్లి నాగేశ్వరావు ఇంటికి కరెంట్ కనెక్షన్ ఇవ్వాలని తెలంగాణా ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి. కృష్ణా రావు డిమాండ్ చేశారు. శుక్ర వారం ఖమ్మం లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్ ఎస్ పి టేకుల పల్లి 2 కాల్వ ల ప్రాంతం పై ( రామచంద్రయ్య నగర్ ) గుడిసెలు వేసుకుని పేదలు జీవిస్తున్నారని , ఆ పేద ప్రజలకు మౌళిక వసతులు కల్పించాలి అన్నారు. కరెంట్ మీటర్ ఉండగా విద్యుత్ అధికారులు ఎలాంటి నోటీసులు జారి చేయకుండా ఆ మీటర్ నూ తొలగించడం తో... ఈ వేసవిలో కరెంట్ లేకపోవడం మూలంగా వారు తీవ్రతిబ్బందులు ఎదుర్కొంటున్నా అదికారులు పట్టించు కొక పోవడం దారుణమన్నారు. ఉద్యమ కారులు రాంబాబు, బాసాటి మాట్లాడుతూ అధికారుల వైఖరి సంజసంగా లేదని చెప్పారు. కరెంట్ మీటర్ ఉండగా తొలగించడం ఎందుకని ప్రశ్నించారు. తొలగించిన తరువాత మీటర్ పెట్టడానికి అభ్యంతరాలు ఎందుకు అన్నారు. ఎస్ సి, ఎస్టీ , బీసీ ముస్లిం మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ భూక్యా ఉపేంద్ర బాయి , లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాణోతూ బద్రు నాయక్ మాట్లాడుతూ నాగేశ్వరరావు ఇంటి కరెంట్ కనెక్షన్ ను పునరుద్ధరించాలని సూచించారు , రజక సంఘం నాయకుడు రేగళ్ల సీతారాములు లు మాట్లాడుతూ కరెంట్ మీటర్ ను తొలగించి తప్పు చేసిన అధికారులు తమ తప్పును సరి చేసుకునేందుకు మరో అవకాశం గా వెంటనే తొలగించిన స్థానంలోనే కరెంటు మీటర్ను తక్షణం బిగించాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పైసల ఐక్యవేదిక చైర్మన్ షేక్. నజీమా , దామల రవి తదితరులు పాల్గొన్నారు.

## కమలం గెలుపు ఖమ్మం అభివృద్ధికి మలుపు



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

కమలం గెలుపు ఖమ్మం అభివృద్ధికి మలుపు అని రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొంతు జ్వాలా నరసింహారావు, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోళ్ల బిక్షపతి లు అన్నారు. శుక్రవారం రాత్రి మండల పరిధిలోని రావినూతల గ్రామంలో 117 బూతులలో బూత్ అధ్యక్షుడు తాళ్లూరి కిషోర్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఎన్నికల ప్రచారాన్ని గడపగడపకు తీసుకువెళ్లి ఓటర్లకు దేశంలో ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పిస్తూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రతినిధిగా ఖమ్మం బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావుకు, తమ అమూల్యమైన ఓటు కమలం గుర్తుకు వేసి గెలిపించి ఢిల్లీకి పంపాలని కమలం తోనే ఖమ్మం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తాళ్లూరు సురేష్, జంపాల రవి, జిడుగు వెంకటేశ్వర్లు, కాలసాని పరశురాం, దొంతు రాధాకృష్ణ మరీదు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా- వైద్యం- ఉపాధి హక్కుల సాధన యువత ఉద్యమించాలి-నానబాల

### -ఖమ్మం జిల్లా కేంద్రంలో గల గిరిప్రసాద్ భవన్ నందు

### -AIYF 65వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది

**సూర్య మేజర్ న్యూస్**





ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ జండా ఎగరవేసినారు అనంతరం వారు మాట్లాడుతూ ఏఐవైఎఫ్ 1959 మే 3న ఢిల్లీలో అవిర్భవించింది ఆనాడు సమాజంలో ఉన్నటువంటి అసంఘటిత శక్తులను ఎదుర్కొనడం కొరకు ఒక యువజన సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆనాటి నుండి దేహాన్ని అయినా ముక్కలు కానిస్తం కానీ దేశాన్ని ముక్కలుగా చేయనీయం అని అనేక పోరాటాలు స్వతంత్ర సమరయోధులతో పాటు చేయడం జరిగింది అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావంలో కూడా అనేక పోరాటాలు నిర్వహించడం జరిగింది. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు ఓటు హక్కు సాధించిన ఘనత మన ఏఐవైఎఫ్ కే దక్కుతుంది అని అన్నారు 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి పార్టీ పార్లమెంటు సాక్షిగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఈరోజు వరకు ప్రతి శాఖలో రిటైర్మెంట్లే తప్ప రిక్రూమెంట్లు లేకుండా పోయాయి అదేవిధంగా దేశంలో ఉన్న గవర్నమెంట్ సంస్థలు అన్నిటిని కూడా ప్రైవేట్ వ్యక్తులకు బడా కార్పొరేట్ శక్తులకు అమ్మకాలు కొనసాగిస్తూ మూలుగే నక్కపై తాటికాయ పడినట్లు చందాగా నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కల్పించకుండా ఫ్యాక్టరీలన్నిటిని కూడా కరోనా టైం లో ముగించి వేసి ఇంతవరకు వాటిని పున ప్రారంభించలేదు మోడీ గారు మతతత్వాన్ని రెచ్చగొడుతూ పార్టీలకు కులమతాల రంగును పులుముతూ రాజకీయాలు చేస్తున్నారు నిర్మించి ఫ్యాక్టరీలు నిర్మించి ఉద్యోగ కల్పన చేయాల్సిన బాధ్యత మరిచి కమిషన్లకు కక్కుర్తి పడి బడా కంపెనీల వద్ద నుండి ఎలక్ట్రికల్ బ్రాండ్ ద్వారా చందాలు స్వీకరించి పార్టీకి లక్షల కోట్ల రూపాయలు దోచుకోవడం జరిగింది అదేవిధంగా యువత ఉద్యోగ కల్పన లేక గంజాయి మత్తు పదార్థాలకు బానిసలై పక్కదారి పడుతూ చెడిపోతున్నారు మరియు దేశంలో ఉన్నటువంటి వెనకబడిన తరగతులకు ఎటువంటి గ్యారెంటీ లేకుండా బ్యాంకు రుణాలు ఇస్తానని ప్రతి పేదవాడి ఖాతాలో నల్లధనాన్ని వెనక్కి తీసుకోవచ్చు 15 లక్షల రూపాయలు ఖాతాల్లో జమ చేస్తానని నేటి వరకు కూడా వేయలేదు భారతదేశపు మోడీ గారి కంటే ముందు 14 మంది ప్రధాన మంత్రులు పనిచేశారు కానీ ఏ ఒక్క ప్రధానమంత్రి కూడా ఈ విధంగా యువత పట్ల దేశ రాజకీయాల పట్ల ప్రజా వ్యతిరేక విధానాలను వ్యవహరించలేదు 193 దేశాల్లో ఉన్న జనాభాలో ఏ దేశంలో కూడా 60 శాతం యువత లేరు కేవలం మన భారతదేశంలో మాత్రమే ఉన్నారు కాబట్టి మన దేశంలో ఉన్న యువత శక్తిని ఉపయోగించుకోవడంలో మీరు పూర్తిగా వైఫల్యం చెందినారు యువత ఆదర్శంగా ఉండాల్సిన వారు ఉద్యోగ కల్పన లేక పక్కదారులు పడుతున్నారు. ఈనెల 13వ తారీఖున దేశవ్యాప్త ఎన్నికలలో నరేంద్ర మోడీకి తగిన గుణపాఠం చెప్పి గద్ద దింపే దానిలో ప్రధాన పాత్ర, AIYF తీసుకుంటుందని ఆయన ఉద్ఘాటించారు ఈ కార్యక్రమంలో AIYF జిల్లా సహాయ కార్యదర్శి మామిళ్ళ శ్రీనాథరెడ్డి., AIYF జిల్లా ఉపాధ్యక్షులు,గనపారపు ఉపేందర్, AIYF వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దోజు శ్రావణ్ కుమార్,AIYF జిల్లా ఆఫీస్ బేరర్, ఉసికల రవి వీరబాబు విజయ్ రవి చంద్రశేఖర్ కోటేష్ అజయ్ కిరణ్ రాము లక్ష్మణ్ వినయ్ కుమార్ చంటి కౌశిక్ తదితరులు పాల్గొనా న్రు.ఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో అన్నం శ్రీనివాసరావు గారి అన్నం సేవా ఫౌండేషన్ అనాధ శరణాలయంలో అన్నదాన కార్యక్రమం చేయ డం జరిగింది. దానిలో భాగంగా AIYF జిల్లా ప్రధాన కార్యదర్శి పోటు ప్రసాద్ గారు AIYFజిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ గారుAI YF నగర కార్యదర్శి జానీమియా గారు Nfiw పోటు కళావతి గారు నిర్మల గారు బోడా వీరన్న గారు AIYF సహాయార్యదర్శిమామిళ్ళ శ్రీనా థ్ రెడ్డిAIYF ఆఫీస్ బేరర్ ఉసికెల రవి ఉపేందర్ వీరబాబు కౌశిక్ అజ య్ రాము రాజేష్ వీరేందర్ అనిల్ కుమార్ చంద్రశేఖర్ పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలి

### -మంత్రి తుమ్మల

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**




మహబూబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి అభ్యర్థి బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మహబూబాద్ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ తుమ్మల నాగేశ్వరావు సూచించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖ సీనియర్ అడ్వకేట్ బోడేపూడి విఠల్ రావు తోపాటు పలువురు నాయకులు శుక్రవారం మహబూబాబాద్ లో మంత్రి తుమ్మల ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారికి దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ బీఆర్ఎస్, బిజెపి అభ్యర్థుల ఓటమి ఎప్పుడో ఖాయం అయిందని అన్నారు. ప్రతి కార్యకర్త నాయకులు పోలింగ్ రోజు వరకు అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కరు ఓటు వేసే విధంగా కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న 6 గ్యారంటీ పథకాలతో పాటు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు . ఈ కార్యక్రమంలో గార్ల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావూరి వెంకట్రామయ్య, వెంకటరెడ్డి, ఆళ్ళ సాంబశివరావు, బొమ్మిశెట్టి హనుమంతరావు, వై కృష్ణారెడ్డి, నూర్జహాన్ తోపాటు కామేపల్లి, టేకులపల్లి మండలాలకు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

**కోరం పుల్లయ్య మృతదేహానికి నివాళులర్పించిన బోడేపూడి**

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తండ్రి కోరం పుల్లయ్య మృతి చెందడంతో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖ సీనియర్ అడ్వకేట్ బోడేపూడి విఠల్ రావు శుక్రవారం టేకులపల్లి మండలం కొయగూడెం వెళ్లి మృత దేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. ఎమ్మెల్యే కనకయ్య కుటుంబ సభ్యులను ఓదార్చరు. ఆయనతోపాటు పలువురు కామేపల్లి, గార్ల మండలాలకు చెందిన నాయకులు ఉన్నారు.

# నీట్ పరీక్షకు అధ్యాపకులు సన్నద్ధం

**- ఎన్.టీ.ఏ నిబంధనలతో వయస్సుతో సంబంధం లేకుండా బైపిసి చదివిన ఎవరైన నీట్ పరీక్ష రాసే అవకాశం**



**ఖమ్మం,సూర్య ( మేజర్ న్యూస్):** ఎన్.టీ.ఏ నిబంధనలు ప్రకారం బైపిసి చదివిన ప్రతి ఒక్కరికి నీట్ పరీక్ష రాసే అవకాశం కలిగిందని నీట్ పరీక్షకు హాజరయ్యే డాక్టర్స్ మెడికల్ అకాడమీ అధ్యాపకులు తెలిపారు. ఖమ్మం నగరంలోని డాక్టర్స్ మెడికల్ అకాడమీ అధ్యాపకులు శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... నీట్ 2024లో చరిత్రాత్మక సన్నివేశం ఖమ్మంలో చోటు చేసుకుందన్నారు. నీట్ పరీక్ష విద్యార్థులు వ్రాయడం ప్రతిచోట ఉంటుంది కానీ ఎన్.టీ.ఏ వయస్సుకు సంబంధించిన నిబంధనలు ఎత్తివేయటం ద్వారా బైపిసి చదివిన ఎవరైన నీట్ పరీక్ష రాసే అవకాశం లభించిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ఖమ్మంలోని డాక్టర్స్ మెడికల్ అకాడమీ అధ్యాపకులు పరీక్ష వ్రాయడానికి సిద్ధం అయ్యారు. దీనిలో భాగంగా ఫిజిక్స్ అధ్యాపకులు రాయల సతీష్ బాబు, కెమిస్ట్రీ అద్యాపకులు భరణికుమార్, జువాలజీ అద్యాపకులు అన్వేష్, బోటనీ అధ్యాపకులు ఉదయ్ కుమార్ లు నీట్ - 2024 పరీక్షను ఎదుర్కోబోతున్నారు. పరీక్ష వ్రాయడం ద్వారా విద్యార్థులు పరీక్ష వ్రాసే విధానం ఎలా అనేది సరియైన అవగాహన ఇవ్వగలుగుతామని అద్యాపకులు అభిప్రాయపడ్డారు.రెండు సంవత్సరాలు బాగా కష్టపడి చదివి కూడా పరీక్ష సమయంలో ఉండే ఒత్తిడి వలన వ్రాసే విధానంపై సరియైన అవగాహణలేక చాలామంది విద్యార్థులు వారు అనుకున్న ఎంబీబీఎస్ గమ్యాన్ని చేరలేకపోతు న్నారన్నారు. వారందరిని దృష్టిలో ఉంచుకొని, స్వీయ అనుభవం ద్వారా ఎంతోమంది విద్యార్థులకు అవగాహన కల్పించే మేలు చేయలనే ఉద్దేశంలో మే 5న జరిగే నీట్ పరీక్ష - 2024 కి హాజరు అవుతున్నామన్నారు. పరీక్షకు సిద్ధమయ్యే అధ్యాపక బృందానికి డాక్టర్స్ మెడికల్ అకాడమీ శుభాకాంక్షలు తెలిపింది.దేశం మొత్తం మీద ఓకే సంస్థ నుండి నాలుగు సబ్జెక్టుల అధ్యాపకులు ఓకే నీట్ పరీక్ష వ్రాయడం ఖమ్మంలోని డాక్టర్స్ మెడికల్ అకాడమీకి మాత్రమే సాధ్యమవుతోందని నిరూపించబోతోంది. 2020లో ప్రభుత్వ కోటాలో 18 మందికి ఎంబీబీఎస్ సీట్లు, 2021 లో 49 మంది, 2022లో 75 మంది, 2023 లో 95 మందికి సీట్లు సాధించి ఈ సంవత్సరం 100 మందికి పైగా మెడికల్ సీట్లు సాధించి ఖమ్మం ప్రాంత ప్రజలకు దిక్సూచిగా డాక్టర్స్ మెడికల్ అకాడమీ చరిత్ర సృష్టించబోతుంది.

# ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

**-ఎన్నికల అబ్జర్వర్ డా. సంజయ్ జి కోల్టే ఐఏఎస్**



**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):** త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని ఎన్నికల అబ్జర్వర్ డా. సంజయ్ జి కోల్టే ఐఏఎస్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ముష్టికుంట్ల చిరునోముల, చొప్పకట్లపాలెం లలోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. గ్రామాల్లోని హోమ్ ఓటింగ్ ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఓటర్లకు పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్నికల సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు. మండల కేంద్రంలోని సరిహద్దు ఎన్నికల చెక్ పోస్ట్ ను తనిఖీ చేసి ఎన్నికల రికార్డులను ఆయన పరిశీలించారు. ఆంధ్ర నుండి వచ్చే ప్రతి వాహనాన్ని పకడ్బందీగా తనిఖీలు చేపట్టి వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు ఆయన వెంట తహశీల్దార్ వున్నం చందర్, ఎంపీడీవోఎల్ రాజు, ఎంపీఓ శాస్త్రి, గిరిధావర్ గుగులోతు లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శులు దామల్ల కిరణ్, బోయినపల్లి శ్రీను, బంధం అర్జున్, రఘు బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ భూమిని ఆక్రమించేందుకు కుట్ర

**- పలుమార్లు కోర్టుకు వెళ్లిన తీర్పు మావైపే**

**-ఆక్రమణదారులతో ప్రాణహాని ఉంది రక్షణ కల్పించండి**

**- విలేకరుల సమావేశంలో బాధితుడు వాసిరెడ్డి శ్రీనివాసరావు**




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్) :**

తమకు చెందిన రిజిస్ట్రేషన్ భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని, అటువంటి వ్యక్తులు మాపై దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని అటువంటి వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఖమ్మం నగరానికి చెందిన బాధితుడు వాసిరెడ్డి శ్రీనివాసరావు కోరారు.

ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మా తండ్రి వాసిరెడ్డి నాగేశ్వరరావు 1997లో వెలుగుమట్ల సర్వేనెంబర్ 494లో ఓబుల్ రెడ్డికి చెందిన రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నామన్నారు. ఓబుల్ రెడ్డికి ఉన్న మొత్తం 10 ఎకరాల్లో మా కుటుంబం 2 ఎకరాలు, కోనా శారద 4 ఎకరాలు, మిగిలిన 4 ఎకరాలు 2005లో ఓబుల్ రెడ్డి వారసులైన రాములమ్మ, కొండారెడ్డి, వెంకట సుమతి, భారతి ప్లాట్లు చేసి ఐదుగురికి అమ్మేరు. అమ్మే క్రమంలో మాకు తెలియకుండా మేము కొనుగోలు చేసిన రెండెకరాలకు కూడా డిక్లరేషన్ చేసి ఇచ్చారన్నారు. 2007లో అనుమోలు భాస్కరరావు, రాంప్రసాద్ అనేవారు అక్రమంగా జిపిఏ పొంది మాభూమిలో కూడా వెంచర్ వేసేందుకు ప్రయత్నించగా కోర్టుకు వెళితే 2013లో మాకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. వారి నుండి మరలా అదే భూమిని చేపూరి సంధ్యారాణి, చేపూరి పద్మలు కొనుగోలు చేసి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. 2013లో ఇంజక్షన్ ఆర్డర్ తీసుకొని వస్తే 2019లో కోర్టు కొట్టువేసి మాకే అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. ఓబుల్ రెడ్డి వేలిముద్రలు ఫోర్జరీ చేశామని కేసువేసి వేదిస్తే మా డాక్యుమెంట్స్ పరిశీలించి 2017లో మాకు అనుకూలంగా తీర్పు వచ్చింది. మా రెండు ఎకరాల భూమికి ఫెన్సింగ్ వేసిన తొలగిస్తున్నారు. సంధ్యారాణి పద్మల స్వగ్రామం బయ్యారం వారిపై అనేక కేసులు ఉన్నాయని, బీసీలు అయి ఉండి అక్రమ పద్ధతిలో ఎస్సీ సర్టిఫికెట్ తెచ్చుకొని ఎంపీపీగా ఎన్నికైతే కలెక్టర్ ఆ పదవిని రద్దు చేశారు. తప్పుడు కుల ధ్రువీకరణ పత్రం ఇచ్చిన తాసిల్దారును కూడా సస్పెండ్ చేశారు. వారి వలన మా కుటుంబానికి ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని, అదేవిధంగా మా భూ పత్రాలు, కోర్టు తీర్పులు పరిశీలించి న్యాయం చేయాలని వేడుకున్నారు. విలేకరుల సమావేశంలో మీగడ వెంకటకృష్ణ, ముళ్ళ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనిని నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

**-కౌలతలకు సంబంధం లేకుండా ఉపాధి కూలీలకు రోజుకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలి**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఉపాధి హామీ పనిని కేంద్రప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని, ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే కుట్రకు పూనుకుంటున్న మోడీకి మూడోసారి అధికారాన్ని ఇవ్వద్దని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏ ఐ పి కే ఎం ఎస్) రాష్ట్ర నాయకులు బందెల వెంకయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు అన్నారు.

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అనుబంధ సంఘం అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఒక బృందంగా ఏర్పడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధి కూలీల పని అడ్డాల కాడికి వెళ్లి సర్వేలు చేస్తూ అందులో భాగంగా శుక్రవారం కామేపల్లి మండలంలోని పలు ఉపాధి కార్మికుల అడ్డాల కాడికి వెళ్లి పనులను పరిశీలించి ఉపాధి కార్మికులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు అనంతరం వారి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కామేపల్లి ఎంపీడీవోకు అందజేశారు సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చినప్పటినుండి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ప్రభుత్వం సరిపడా నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేసేందుకు కుట్రలకు పాల్పడుతుందని, నిధులను తగ్గించడానికి అనేక సమస్యలు సృష్టించి పథకాన్ని పాతరపెట్టే ప్రయత్నం చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చేది తక్కువ వేతనాలే అయినప్పటికీ వేసవికాలంలో ఎలాంటి ఉపాధి లేక కుటుంబాలను పోషించుకోలేక ఉపాధి పనికి వెళుతున్నారని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 600 రూపాయలు




చెల్లించి పెండింగ్లో ఉన్న వేతనాలను ఇవ్వాలని అలానే వారానికి ఒకసారి మస్టర్ ప్లే సిప్పులను ఇవ్వాలి పని ప్రదేశంలో ఓఆర్ఎస్ మెడికల్ కిట్లు మజ్జిగ పాకెట్లు. మంచినీళ్లు. టెంటు సౌకర్యం. వైద్య సౌకర్యం సదుపాయాలు కల్పించాలి. గడ్డ పలుగులు. పారలు. బొచ్చెలు (తట్టలు) ప్రభుత్వమే అందరికీ ఇవ్వాలి పని ప్రదేశంలో ప్రమాదవశాతు చనిపోయిన కుటుంబాలకు 50 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఎన్ఎంఎంఎస్ లను నుండి ఏపీఓ లను అందరిని ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించాలి. ఈఎస్ఐ. పిఆర్సి ని అమలు చేయాలి అని వారు అన్నారు ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసే కుట్రకు పూనుకుంటున్న మోడీకి మూడోసారి అధికారాన్ని ఇవ్వద్దని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సంయుక్త మండల సహాయ కార్యదర్శి ఎన్ వి రాకేష్ ఏ ఐ పి కే ఎం ఎస్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు కూరాకుల నరసయ్య కేలోత్ పాపారావు ప్రగతిశీల రైతు సంఘం డివిజన్ అధ్యక్షుడు గుగులోతు తేజ నాయక్ ప్రగతిశీల వ్యవసాయ సంఘ నాయకులు చల్లా రాజు ఎర్రయ్య సీతారాములు బిక్షం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం నాయకుడి మృతి..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే 3)సింగరేణి మండల కేంద్రములోని తెలుగుదేశం పార్టీ వీరాభిమాని కంచిరమేష్ నాయుడు ఆకస్మిక మరణానికి చింతిస్తున్నాము వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారికి తెలుగుదేశం పార్టీ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నము. ఈ కార్యక్రమం




రేపు ఉదయం 9 గంటలకు కారేపల్లిలో శ్మశాన వాటికలో నిర్వహించబడును కావున టిడిపి కార్యకర్తలు అభిమానులు స్నేహితులకు తెలియపరచడమైనది